జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 119 | హైదరాబాద్, ఫిబ్రవరి 19 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00




# గోదావరి -కావేరీ నదుల అనుసంధానికి ముందడుగు..

## రాష్ట్రాల సూచనల మేరకే ప్రాజెక్టు డిజైన్లు: కేంద్రం

ఢిల్లీ: గోదావరి -కావేరీ నదుల అనుసంధానికి తొలి అడుగు పడింది. ఐదు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అన్ని రాష్ట్రాలే ఒకే అంటున్నా తమ నీటి హక్కులకు భంగం కలిగించవద్దని తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తేల్చి చెప్పాయి. మరోవైపు, ముందు మిగులు జలాల లెక్క తేల్చాకే ముందుకు వెళ్లాలని స్పష్టం చేసింది తెలంగాణ. ఈ క్రమంలోనే గోదావరి - కావేరి నదుల అనుసంధానం అంశాన్ని ముందుకు తీసుకెళ్లడం కోసమే సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా, భాగస్వామ్య రాష్ట్రాల సూచనల మేరకు ప్రాజెక్టు డిజైన్లలో సవరణలు చేసేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.గోదావరి - కావేరీ అనుసంధానంపై రాష్ట్రాల అభిప్రాయాల సేకరణ మొదలైంది. తొలి భేటీ ఢిల్లీలో జరిగింది. నీటి లభ్యత ఎక్కడ ఉందన్న దానిపై చర్చ జరిగింది. ఇచ్చంపల్లి దగ్గర నీటి లభ్యత లేదని రెండు తెలుగు రాష్ట్రాలు స్పష్టం చేశాయి. (మిగతా 2లో..)

# కేసీఆర్ మేడారం పర్యటన అనూహ్యంగా రద్దు



భూపాలపల్లి: ముఖ్యమంత్రి కేసీఆర్ తన మేడారం పర్యటనను ఆకస్మికంగా రద్దు చేసుకున్నారు. ఆయన వస్తారని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో మేడారం చేరుకున్నారు. హెలీప్యాడ్‌ను సిద్ధం చేయడంతోపాటు రోప్ పార్టీతో మాక్‌డ్రిల్ నిర్వహించి సీఎం కోసం నిరీక్షించారు. అయినప్పటికీ సీఎంవో నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో సాయంత్రం 4గంటల వరకు ఎదురుచూసి అంతా తిరుగుముఖం పట్టారు. టీఆర్ఎస్ శ్రేణులు, మేడారం వచ్చిన భక్తులు కేసీఆర్ రాకపోవడంతో నిరాశ చెందారు. కాగా, పర్యటన రద్దు వెనుక కారణాలపై అనేక ప్రచారాలు జరుగుతున్నాయి. ప్రధానంగా 20వ తేదీన మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్ధవ్‌ఠాక్రేతో కేసీఆర్ భేటి ఉంది. (మిగతా 2లో..)

## మంత్రి కేటీఆర్‌కు హార్వర్డ్ ఆహ్వానం



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఐటీ, మునిసిపల్, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్?కు ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి ఆహ్వానం అందింది. ఇండియా కాన్ఫరెన్స్ ఎట్ హార్వర్డ్ సదస్సులో పాల్గొనాల్సిందిగా కేటీఆర్‌ను హార్వర్డ్ కోరింది. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి తీసుకున్న చర్యలు, టర్బో ఛార్జింగ్ ఇండియా అనే అంశాలపై ప్రసంగించాలని కేటీఆర్?ను హార్వర్డ్ కోరింది. హార్వర్డ్ యూనివర్సిటీలో ఈనెల 20న జరగనున్న ఈ సదస్సులో మంత్రి కేటీఆర్ వర్చువల్‌గా పాల్గొని తన అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ సదస్సులో ఆయన ప్రాతినిథ్యం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు నిర్వాహకులు తెలుపగా.. మంత్రి కేటీఆర్ సైతం అదే ఉత్సాహాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి కౌంట్‌డౌన్..

## వరుసగా మూడోరోజు బలగాలు ఆయుధ మోహరింపు



ఢిల్లీ: రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఆదివారం రష్యా - బెలారస్‌తో కలిసి చేసే అణ్వాయుధ డ్రిల్స్ పరిస్థితిని మరింత దిగజార్చాయి. ఉక్రెయిన్ నుంచి భారతీయుల తరలింపుకు మూడు ప్రత్యేక విమానాలను నడిపిస్తోంది కేంద్ర ప్రభుత్వం. రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధానికి కౌంట్‌డౌన్ ప్రారంభయ్యింది. బెలారస్‌తో కలసి రష్యా ఆదివారం నిర్వహించబోయే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు, క్రూయిజ్ మిసైల్స్‌తో డ్రిల్స్- వార్ టెన్షన్‌ను పెంచేశాయి. బెలారస్ అధినేత లుకాషెంకోతో- పుతిన్ భేటీ కావడం కలకలం రేపింది. మరోవైపు వరుసగా మూడోరోజు రష్యా బలగాలు ఆయుధ మోహరింపులను, విన్యాసాలను ఉధృతం చేశాయి. లుకాషెంకోతో- పుతిన్ స్వయంగా ఈ యుద్ధ విన్యాసాలను తిలకించబోతున్నారు. రష్యాకు చెందిన త్రివిధ దళాలు , ప్రత్యేక దళాలు ఈ విన్యాసాల్లో పాల్గొంటున్నాయి.రష్యా కయ్యానికి కాలు దువ్వుతున్నవేళ, అమెరికా అధ్యక్షుడు బైడెన్- ఐరోపా, నాటో దేశాలతోపాటు ఇతర దేశాధినేతలతో వర్చువల్ సదస్సు ఏర్పాటు చేయబోతున్నారు. మరోవైపు ఉక్రెయిన్ సరిహద్దుల దగ్గర లక్షా 69వేల నుంచి లక్షా 90వేల మంది సైనికులను రష్యా మోహరించిందని- అమెరికా దౌత్యవేత్త మైఖేల్ కార్పెంటర్ చెప్పారు. ఉక్రెయిన్ సరిహద్దుల దగ్గర నుంచి రష్యా బలగాల ఉపసంహరణలో నిజం లేదన్నారు. రష్యా -ఉక్రెయిన్ టెన్షన్ మధ్య అమెరికా వైస్‌ప్రెసిడెంట్ కమలా హ్యారిస్ జర్మనీ పర్యటనపై ఉత్కంఠ నెలకొంది. నాటో చీఫ్‌తో ఆమె భేటీ అయ్యారు. తాజా పరిస్థితిపై చర్చించారు. అయితే అమెరికా తీరుపై రష్యా తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. యుద్ధ విన్యాసాలతో ఎవరు భయపడాల్సిన అవసరం లేదని క్రెమ్లిన్ ప్రకటన విడుదల చేసింది.రష్యా దాడులు చేయొచ్చనే అనుమానంతో ఉక్రెయిన్ హైఅలర్ట్‌లో ఉంది. అక్కడ భద్రతను పటిష్టం చేశారు. మరోవైపు యుద్ధమే జరిగితే ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో అక్కడి ప్రభుత్వం ప్రజలకు చెబుతోంది. అటు ఈ యుద్ధం వినాశనకరంగా ఉంటుందని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. మరోవైపు ఉక్రెయిన్‌లో చిక్కుకున్న భారతీయులను తరలించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఈనెల 22,24,26 తేదీల్లో ఎయిర్ ఇండియా ఉక్రెయిన్‌కు మూడు ప్రత్యేక విమానాలను నడిపిస్తోంది. 286 సీట్ల సామర్థ్యం ఉన్న బోయింగ్ 787 విమానాల్లో భారతీయ విద్యార్థులను తరలిస్తారు. ఉక్రెయిన్‌లో దాదాపు 10 వేల మంది భారతీయులు ఉన్నారు.

## గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల బ్రాండ్ మరింత పెంచాలి..పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి



హైదరాబాద్: ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, అన్ని విభాగాధిపతులతో ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. డిఎంఇ రమేష్ రెడ్డి, ఎండి చంద్రశేఖర్ రెడ్డి ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విభాగాల వారీగా పనితీరు గురించి మంత్రి సమీక్షించారు. గత సమీక్షలో తీసుకున్న నిర్ణయాల అమలు, పురోగతిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నారన్నారు. విలువైన వైద్య పరికరాలు సమకూర్చుకోవడం, ఔషధాల కొరత లేకుండా చూసుకోవడంతో పాటు..అవసరమైనన్ని నిధులను ప్రభుత్వం ఇస్తున్నదని చెప్పారు. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులపై నమ్మకం మరింత పెరిగేలా సేవలందించాలని సూచించారు. చికిత్స విషయంలో కార్పొరేట్ ఆసుపత్రులకు ఏ మాత్రం తీసిపోకుండా ఉన్నామని, పేషెంట్లతో ఆప్యాయంగా ఉంటూ వైద్య సేవలు అందిస్తే మరింత మంచి పేరు వస్తుందన్నారు. ఆస్పత్రి సిబ్బంది కూడా రోగులు, అటెండర్లతో మర్యాదగా వ్యవహరించాలన్నారు. పేషంట్లను హెచ్ వోడీలు పలకరిస్తూ ఆరోగ్య సేవలు ఎలా అందుతున్నాయి అని తెలుసుకోవాలన్నారు. రోగులకు అన్ని వేళల్లో అత్యవసర వైద్య సేవలు అందాలని, ఆరోగ్య శ్రీ -ఆయుష్మాన్ భారత్ కేసులు మరింత పెరగాలన్నారు. ఇతర రాష్ట్రాల వారికి సైతం ఈ పథకంలో భాగంగా చిక్సితలు అందేలా చూడాలన్నారు. (మిగతా 2లో..)

# పూణెలో బర్డ్‌ఫ్లూ కలకలం



మహారాష్ట్ర: మహారాష్ట్రలో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. థానేలో జిల్లాలో మరోసారి బర్డ్‌ఫ్లూ ఆందోళన కలిగిస్తోంది. జిల్లాలోని వెహ్లోలిలో ఉన్న ఓ కోళ్లఫారంలో వంద కోళ్లు మృత్యువాత పడ్డాయి. దీంతో బర్డ్ ఫ్లూ సోకే కోళ్లు మరణించాయనే అనుమానంతో కోళ్ల నమూనాలను పుణెలోని ల్యాబ్‌కు పంపించారు. బర్డ్ ఫ్లూ ముప్పును పరిగణనలోకి తీసుకుని, నమూనాలను పూణేలోని ల్యాబ్‌కు పంపారు. ఈ వైరస్ వ్యాప్తి మరింత చెందకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పశుసంవర్థకశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ రాజేష్ జె నర్వేకర్ అప్రమత్తమయ్యారు. వెంటనే ఆ ఫారంలోని కోళ్లను చంపివేయాలని ఆదేశించారు. వెహ్లోలీకి కొన్ని కిలోమీటర్ల పరిధిలో ఉన్న సుమారు 25 వేల కోళ్లను చంపేయాలని అధికారులకు సూచించారు. అంటువ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా పశుసంవర్థక శాఖను ఆదేశించారు. జిల్లాలో హెచ్5ఎన్1 ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా కారణంగా పక్షులు చనిపోయాని థానే జెడ్పీ సీఈఓ డా. బహుసాహెబ్ దంగ్డే వెల్లడించారు. బర్డ్ ఫ్లూ కేసులను గుర్తించినట్లు కేంద్ర పశు సంవర్థక శాఖకు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. చనిపోయిన కోళ్ల నమూనాలను సేకరించి పరీక్ష కోసం పూణే ఆధారిత ప్రయోగశాలకు పంపామని తెలిపారు.ఏవియన్ ఇన్‌ఫ్లూఎంజాని సాధారణంగా బర్డ్ ఫ్లూ అని పిలుస్తారు. ఇది పక్షుల (ముఖ్యంగా బాతులు, పెద్దబాతులు,అడవి నీటి కోడి)కు వ్యాపించే అంటు వ్యాధి. అడవి పక్షులు వైరస్ లక్షణాలను చూపించకుండానే వైరస్‌ను మోసుకెళ్ల గలవని అధికారులు చెబుతున్నారు. వాటి ఈకలు లేదా మలం ద్వారా పౌల్ట్రీలకు వ్యాపింపచేస్తాయని అంటున్నారు.

# మహిళలు తిరగబడి గద్దె దించే రోజు వస్తుంది

## రాష్ట్రంలో దౌర్భాగ్య పరిస్థితికి కారణం కేసీఆర్ టీడీపీ మహిళా నేత, ప్రొఫెసర్ జోస్న



హైదరాబాద్: రాత్రిపూట రోడ్డుపై వెళ్తుంటే దాహమేస్తే మంచినీళ్ల బాటిల్ దొరకదు కానీ.. మద్యం మాత్రం తప్పకుండా దొరుకుతుందని తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు ప్రొఫెసర్ జోస్న అన్నారు. రాష్ట్రాన్ని ఇంతటి దౌర్భాగ్య పరిస్థితికి తెచ్చిన వ్యక్తి సీఎం కేసీఆర్ అని ఆమె ఆయన పేర్కొన్నారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా టీడీపీ మహిళా నేత, ప్రొఫెసర్ జోస్న మాట్లాడుతూ 'దక్షిణాది రాష్ట్రాల్లో అత్యధిక మద్యం వినియోగించేది తమిళనాడులో.. స్టాక్ కూడా అదే స్థాయిలో పెట్టుకుంటారు.. కానీ.. అక్కడ మన దగ్గర ఉన్నంతటి భయానక పరిస్థితి లేదు.. దౌర్భాగ్య పరిస్థితి కూడా లేదు.. ఈ పరిస్థితికి తెచ్చిన వ్యక్తం సీఎం కేసీఆర్.. ఇది కేవలం రాజకీయంగా ఆయనను విమర్శించడానికో.. తిట్టడానికో చెప్పడం లేదు.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులు చెబుతున్నా..వీటి మీద సమాజంగా మనం స్పందించాల్సిన అవసరం వచ్చింది' అన్నారు.

షాపులు పెట్టుకో.. ఆదాయం తెచ్చుకో కానీ..

షాపులు పెట్టుకో.. ఆదయాం తెచ్చుకో.. కానీ మద్యం షాపులు తగ్గించు.. ఎక్కడ పడితే అక్కడ.. గుడి లేదు.. బడి లేదు.. ఇళ్లలో సంసారాలు చేసుకుంటున్నారన్న ధ్యాసే లేదు.. ఎక్కడ పడితే అక్కడ మద్యం దుకాణాలు పెట్టేస్తున్నారు. దుకాణాలు పెట్టడానికో పద్ధతంటూ లేదు.. నా వద్ద పెద్ద టెక్నాలజీ వాడుతున్నా అని చెబుతున్న మంత్రి కేటీఆర్.. మద్యం దుకాణాలు ఎక్కడెక్కడ పెడుతున్నారు.. గుడికి.. బడికి..నివాసాలకు ఎంత దూరంలో మద్యం దుకాణాలుంటున్నాయో జియో ట్యాగింగ్ పెట్టుకుని తెలుసుకుని చూడలేని దుస్థితి మంత్రి కేటీఆర్ ది.. అని టీడీపీ మహిళా నేత, ప్రొఫెసర్ జోస్న అన్నారు. (మిగతా 2లో..)

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

## అధిక యూరియా వాడటం పంటలకు అనర్థం



పొన్నూరు ఫిబ్రవరి18( ప్రజా పాలన ప్రతినిధి) :మండల పరిధి దండమూడి గ్రామంలో శుక్రవారం పొన్నూరు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ టి సి డి డి ఎ శివ కుమారి, ఎఫ్ టి సి ఏ డి ఏ రత్నకుమారి తోపాటు స్థానిక వ్యవసాయ సంచాలకులు సిహెచ్. తిరుమల దేవి పాల్గొన్నారు. గ్రామం లోని మొక్కజొన్న పంటలను పరిశీలించి పురుగు ఉండటం పొలంలో అక్కడక్కడ మొక్కలు ముడుసుకుపోవటం గమనించారు. అనంతరం రైతులకు మొక్కజొన్న లో సస్యరక్షణ చర్యలు చేపట్టటం వివరించారు. అధికంగా యూరియా వినియోగించడం వలన భూసారం అగ్గి చీడపీడలు ఆశిస్తాయని సూచించారు. వివిధ తెగుళ్ల నివారణకు గాను మైక్రో న్యూట్రీయంట్ 5 గ్రాములు లీటర్ నీటికి పిచికారీ చేసి వెయ్యాలని తెలిపారు. అధికంగా ఎరువుల వాడకం తగ్గించి రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలని అలానే వివిధ వ్యవసాయ అంశాల పై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవో ప్రసన్న , ఏఈఓ సురేష్ గోపి, వి ఏ ఏ ప్రవలిక, దండమూడి సర్పంచ్ వంశీ రెడ్డి, పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకం దారులకు ఆర్థిక చేయూత: ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు ఫిబ్రవరి18( ప్రజా పాలన ప్రతినిధి) :గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు వారి జీవనోపాధి అభివృద్ధికై ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ వారి మెరుగైన జీవనోపాధి కొరకై రుణాలు అందజేస్తుందని పొన్నూరు శాసనసభ్యులు కిలారి రోశయ్య అన్నారు. పొన్నూరు మండలం గాయం వారి పాలెం గొర్రెల పెంపకం దారులకు సమగ్ర గొర్రెల అభివృద్ధి సంస్థ ద్వారా మంజూరైన 5 లక్షల రూపాయల ఋణం చెక్కును అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పశు, వ్యవసాయ ఇతర రంగాలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్థిక చేయూత తో పాటు బ్యాంకుల నుండి రుణ సహాయం పొందే విధంగా చర్యలు తీసుకున్నారని ఈ సందర్భంగా కిలారి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డొక్కు సీతారామరాజు, గొర్రెల సంఘం అధ్యక్షుడు నాలి వెంకటేశ్వరరావు, కొణతం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మోకాళ్లపై వీఆర్ఏల నిరసన



నందిగామ ఫిబ్రవరి 18 ప్రజాపాలన ప్రతినిధి: ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న వీఆర్ఏల సమస్య లను పరిష్కరించాలని వినూత్నమైన రీతిలో మోకా ళ్ళపై నిరసన ప్రదర్శన చేశారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూరా ష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని గత పది రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు నిర్వహి స్తామన్నారుప్రభుత్వం వీఆర్ఏల సమస్యలు పరిష్క రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందనితక్ష ణమే వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని డిమాం డ్ చేశారురాబోయే రోజుల్లో ఈ సమస్య పరిష్కారం కాకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు వెళ్తానని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ కే సైదులు కే శ్రీనివాస రావు జీ వరలక్ష్మి యం గురవయ్య వెంకటమ్మ కె.పౌల్ పాల్గొన్నారు

## నిశ్చితార్థ వేడుకలు ఎమ్మెల్యే మొండితోక జగన్మోహ నరావు



నందిగామ ఫిబ్రవరి 18 ప్రజాపాలన ప్రతినిధి: పట్టణం లోని శ్రీకరం కల్యాణ మండపంలో డాక్టర్ కాపా భాను ప్రసాద్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలో స్థానిక ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు ముఖ్యఅతిథిగా విచ్చే సి నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్ష లు తెలిపారుఈ కార్యక్రమంలో స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఉదయభాను చొరవతో శరవేగంగా జరుగుతున్న పెండింగ్ రోడ్డు పనులు



జగ్గయ్యపేట ఫిబ్రవరి 18 ప్రజా పాలన ప్రతినిధి: జగ్గ య్యపేట మండలంషేర్ మహామ్మద్ పేట గ్రామం నుం చి రామచంద్రుని పేటకు వెళ్ళే రొడ్డు మార్గం సుమారు కిలోమీటరు సి సి రోడ్డు మంజూరు కావడం జరిగింది 1/2 కిలో మీటరు రోడ్డు పోయించడం జరిగింది, అ యితే నిధులు రాకపోవటం వలన మిగిలిన రోడ్డు ఆ గిపోవడం జరిగింది, గ్రామ పిల్లలు ప్రతి రోజు పాఠశా ల కు అదే మార్గం గుండా వెళ్ళాల్సి ఉంది, అయితే సంగం పూర్తి అయిన రొడ్డు లో ప్రతి రోజు పిల్లలు వె ళ్తూ ఇబ్బంది పడుతున్నారన్న విషయం తెలుసుకు న్న జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభు త్వ విప్.సామినేనిఉధయభాను వెంటనే ఆ రొడ్డు ప నులు పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు, ఆయన అదేశాలనుసారం రోడ్డు పనులను ప్రారంభించి హు టాహుటిన రొడ్డు పనులు షరవేగంగా పూర్తి చేయడం జరుగుతుంది.

# కేసీఆర్ ఒరగబెట్టింది ఏమీలేదు

**జాతీయ బిజెపి కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి**



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో రంగారెడ్డి జిల్లా కిసాన్మోర్చాఅధ్యక్షుడు జక్కా రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు సురేష్ రెడ్డి కేరళ తమిళనాడు ఇంచార్జి మధుసూదన్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రంగారెడ్డి జిల్లాలో పర్యటన భాగంగా ఇక్కడికి రావడం జరిగిందని, ఈ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో రైతుబంధు పేరుతో రైతుల నెత్తురు సాగుతుందని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫజల్ బీమా యోజన, రైతు రుణమాఫీ, ఇతర సబ్సిడీలను ఎత్తివేయడం జరిగిందని గత ఏడు సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది రైతులు ఆత్మహత్య చేసికొని చనిపోయారని ముఖ్యమంత్రి కేసీఆర్ మాత్రం రైతులు చనిపోతుంటే కనీసం వారిని పలకరించిన సందర్భం లేవని , రైతులకు కష్టాలు పడుతుంటే ముఖ్యమంత్రి మాత్రం హాయిగా ఫాంహౌస్ లో పడుకున్నాడు అని తెలిపారు. అదేవిధంగా రైతులకు సబ్సిడీ లు ఇస్తామని మాట పలికిన కెసిఆర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తిరగరాయడం ఎంతవరకు సమంజసం కెసిఆర్ పైన మండిపడ్డారు. అత్యున్నతమైన అటువంటి పార్టీగా బిజెపి వెలుగుతుంది అనే ఉద్దేశంతో ఈనాడు రాష్ట్రంలో కేసీఆర్ వరగబెటింది ఏమీలేదని పని విధానాన్ని ఎండగట్టాలని కిసాన్ మోర్చానాయకుడు మధుసూదన్ రెడ్డి మండిపడ్డారు.బిజెపి రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఎన్నికల హామీ చెరువులో వాకింగ్ ట్రాక్ పేరుతో మట్టి నింపి స్థానిక రైతులకు అన్యాయం చేస్తున్నారని, స్థానిక వెంచర్ల లో పార్కు స్థలాలు కూడా ఆక్రమణలకు గురి అవుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వరి కొనుగోలుకు డబ్బులు ఇస్తున్న రాయితీని తెలంగాణ ప్రభుత్వం రైతులకు దక్కకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా కేరళ ఇన్చార్జ్ గోని మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు అంజయ్య, స్థానిక బిజెపి నాయకులు ముత్యాల మహేందర్, దిలీప్, శాంతకుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతలను దర్శించుకున్న ఏ.ఐ.టి.యు.సి నాయకులు



ఫిబ్రవరి18. క్యాతనపల్లి. ప్రజాపాలన ప్రతినిధి :సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో జరుగుతున్న,, ఆర్కే -1 ఏ సమ్మక్క - సారక్క జాతరను జెబీసీసీఐ పర్మనెంట్ వేజ్ బోర్డు సభ్యులు మరియు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి సీతారామయ్య దర్శించుకోవడం జరిగింది.ఈ ఆయన మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం ఎంతో వైభవంగా నిర్వహిస్తున్న, ఈ సమ్మక్క - సారక్క తల్లుల జాతరను ఈ చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అందరూ తప్పకుండా దర్శనం చేసుకోవాలని అన్నారు.. అలాగే ఆ అమ్మ వార్ల యొక్క చల్లని ధీవేన అందరి మీద ఉండాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమం లో వారితో పాటు రామకృష్ణాపూర్ ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి యం.డి అక్బర్ అలీ,, బ్రాంచి ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య,, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రామడుగు లక్ష్మణ్,,మందమర్రి ఏఐటీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు బీమనాధుని సుదర్శన్, దాగం మల్లేష్,, ఆర్కే 1 ఏ గని ఫిట్ సెక్రటరీ సురమళ్ళ వినయ్ కుమార్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ గోవిందుల రమేష్,, కేకే 1 గని ఫిట్ సెక్రటరీ ప్రభాకర్,, ఆర్కె పి సివిల్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ నల్ల రాజేష్,, కమిటీ సభ్యులు మెడం బాలిరెడ్డి, సుంకరి గట్టయ్య,ఎల్తూరి శ్రీనివాస్, మారం రాజు, సిలివేరు హరిష్, మంద రమేష్, ఏలూరి శ్రీనివాస్, తిరుపతి మరియు అన్ని గనుల ఏఐటీయూసీ యూనియన్ నాయకులు ఇంకా ఏఐటీయూసీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ మమ్మయమ్మ ఉత్సవాలు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేది 18ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్న నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో మంగళపల్లి లో మమ్మ యమ్మ జాతర సందర్భంగా తెలంగాణ గుర్తింపు దేవాలయంగా చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్ ను కోరారు ఎమ్మెల్యే మంచి రెడ్డికిషన్ రెడ్డి ఆధ్వర్యంలో గుడి ప్రాంగణం రోడ్డు పనులు వేగవంతం చేయడం జరిగింది అని గుడి చైర్మన్ నారని నరసింహ గౌడ్ మాట్లాడుతూ. కులికుతుబ్షా కాలం నుండి గుడి నిర్మాణం గత రెండు వందల సంవత్సరాల క్రీస్తుపూర్వం లో నుండి గుడి దేవస్థానం వైభవంగా పూజలు నిర్వహిస్తూ రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే విధంగా గుర్తింపుగా పేరు ప్రఖ్యాతి పొందిన మ్మమా యమ్మ అమ్మవారు కోరుకుంటే కొంగుబంగారం ఐ తీరుగా అమ్మవారు దీవెనలు అందిస్తారని అని తెలిపారు ప్రభుత్వ సహాయ సహకారాలు గుడి డెవలప్మెంట్కు ఎమ్మెల్యే కిషన్ రెడ్డి అందిస్తామని వారి తెలిపారు రాష్ట్ర దేవత గా గుర్తింపు చేసే విధంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొప్పు జంగయ్య, ఉప్పల కృష్ణ, చైతన్యబాబు, పరమేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ కృష్ణంరాజు, కౌన్సిలర్ నా రాణి మౌనిక సుధాకర్ గౌడ్, కౌన్సిలర్ కమర్ల యాదగిరి., మౌనిక ఉదయ పాల్, పోతురాజు నరసింహ, నవీన్ గౌడ్, నరేష్, నరసింహ, వెంకటేష్, దర్శన్, బిక్షపతి, స్వామి, నారాయణి గుట్ట నరసింహ, తదితరులు పాల్గొన్నారు,

# బద్రి వెంకటయ్య 36వ వర్ధంతి




ఫిబ్రవరి18. క్యాతనపల్లి. ప్రజా పాలన ప్రతినిధి. జిల్లాలోనే పెద్ద మేజర్ గ్రామ పంచాయతీగా కొనసాగిన. క్యాతనపల్లి తొలి ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికయ్యారు. ఇతని మనవడు అయినటువంటి బద్రి సంతోష్ ను శుక్రవారం రోజున ప్రజాపాలన ప్రతినిధి . ప్రశ్నించగా ఆయన ఆసక్తికర విషయాలను తెలిపారు. పంచాయతీ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ఆరుగురు సర్పంచ్ గా ఎన్నికయ్యారు తొలి సర్పంచ్ గా బద్రి వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం. గ్రామపంచాయతీ లోని అమరావది గ్రామానికి చెందిన వెంకటయ్య 1958బి1971 వరకు మూడు సార్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అప్పట్లో వెంకటయ్య కుటుంబానికి అమరావది క్యాత నపల్లి గ్రామం లో భూములు ఉండేవి. దీంతో వెంకటయ్య తరచూ రైతులతో వివిధ అంశాలపై చర్చించడం అందరి సాధకబాధకాలను తన సొంత బాధలు గా భావించి అందరితో కలివిడిగా ఉంటూ జిల్లాలోని ముఖ్య నాయకుల తో సత్సంబంధాలు ఉండేవి అందరికీ పరిచయస్తుడు కావడంతో గ్రామస్తులందరూ ఆయనను సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బొగ్గు గనులు ఏర్పడ్డాక ముందు అమరావది. కుర్మపల్లి దుబ్బపల్లి గ్రామాలు మాత్రమే ఉండేవి.1964లో బొగ్గు గనుల ఆవిర్భావంతో రామకృష్ణాపూర్ కార్మిక క్షేత్రం గా ఏర్పడింది దీంతో అప్పటివరకు గ్రామ ఓటర్ల పై ఆధారపడ్డ సర్పంచ్ అభ్యర్థులు కార్మిక కుటుంబాల ఆదరణతో ఎన్నిక కావడం ప్రారంభించారు. తొలి సర్పంచ్ వెంకటయ్యకు మనవళ్లు మనవరాళ్లు ఉన్నారు. ఈరోజు ఇతని మనవాళ్ళు అయినా బద్రి సతీష్. బద్రి ప్రకాష్. బద్రి సంతోష్ లు వెంకటయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.

## పార్టీలో పనిచేసేవారికి తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుంది: ఇనుగాల భీమారావు



హైదరాబాద్ : పార్టీలో పనిచేసేవారికి తప్పకుండా తగిన గుర్తింపు ఉంటుందని రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమారావు అన్నారు. కేంద్ర మంత్రి పశుపతి కుమార్ పారస్ నాయకత్వంలో గల లోక్ జనశక్తి పార్టీ సభ్యత్వాలను పూర్తి చేసి, ఆయా వివరాలను రాష్ట్ర అధ్యక్షుడు ఇనుగాల భీమారావుకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇల్లందుల సమ్మయ్య అందచేశారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ క్రియాశీలకంగా పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. మార్చి చివరినాటికల్లా జిల్లాలోని నాయకులు, రాష్ట్ర నాయకులు వారి వారి టార్గెట్స్ ను పూర్తిచేయాలన్నారు. టార్గెట్స్ ఆధారంగా ఏప్రిల్ నెలలో పూర్తి స్థాయిలో కమిటీల నిర్మాణం ఉంటుందన్నారు.

## గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల బ్రాండ్ మరింత పెంచాలి..పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

కిడ్నీ, మోకాలు, తుంటి ఎముకల మార్పిడి సర్జరీలు పెరగాలన్నారు. కరోనా బాధిత గర్భిణీలకు వైద్య సేవలు అందించిన గాంధీ గైనిక్ డిపార్ట్మెంట్ ను మంత్రి అభినందించారు. సీ సెక్షన్ డెలివరీలు తగ్గించి, నార్మల్ డెలివరీలు ఎక్కువగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే రీతిలో మాతా, శిశు మరణాలు పూర్తిగా తగ్గించాలన్నారు. డెలివరీ జరిగిన వెంటనే కేసీఆర్ కిట్స్ అందించాలన్నారు. మాతా, శిశు మరణాలు, సాధారణ మరణాలు, సి సెక్షన్లపై ఆడిటింగ్ రిపోర్ట్ సిద్ధం చేయాలన్నారు. సివిల్ వర్క్స్ పనులను రెండు ఆసుపత్రుల్లో వెంటనే పూర్తి చేయాలన్నారు. ఉస్మానియాలో కొత్త మార్చురీ 9 నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. నెలవారీ సమీక్ష ఉంటుందని, విభాగాల వారీగా రిపోర్టులతో సిద్ధంగా ఉండాలన్నారు. పని చేసేవారికి తప్పక ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు.

## కేసీఆర్ మేడారం పర్యటన అనూహ్యంగా రద్దు

(మొదటి పేజీ తరువాయి)

దీనికి సంబంధించి కీలకనేతలు, సలహాదారులతో కేసీఆర్ సమీక్షిస్తున్నట్లుగా సమాచారం అందింది. దేశ రాజకీయాల్లో మరో కూటమి ఏర్పాటుకు తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌తో కూడా సంప్రదింపులు జరిపే క్రమంలోనే మేడారం రాలేకపోయారని ప్రచారం జరుగుతోంది. అలాగే ఆరోగ్యం సహకరించకపోవడంతో మేడారం పర్యటన రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి కేసీఆర్ మేడారానికి రాకపోవడంపై రకరకాలుగా చర్చ సాగుతోంది.

## మహిళలు తిరగబడి గద్దె దించే రోజు వస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని ఆడ బిడ్డలందరూ నా అక్క, చెల్లెళ్లు అని అని చెప్పుకునే కేటీఆర్.. ఎంత మంది అమ్మాయిల మీద దాడులు.. అఘాయిత్యాలు జరిగినా స్పందించలేదు.. సిరిసిల్లలో.. నీ అనుచరుడు గిరిజన బాలిక మీద అత్యాచారం చేస్తే.. ఆదుకుంటానని చెప్పి వారిని కలిసే అవకాశం ఇవ్వడం లేదని ఆరోపించారు. అధికారంలో ఉన్న మంత్రి కేటీఆర్.. కేసీఆర్ స్పందిచడం లేదు కాబట్టే తాము ఈ పోరాటం చేపట్టామని టీడీపీ మహిళా నేత, ప్రొఫెసర్ జోస్న తెలిపారు.

ఇవాళ్టి రోజున అహంకారంతో మహిళలకు భద్రత కల్పించకుండా.. వారిపై అఘాయిత్యాలు జరుగుతున్నా పట్టించుకోకుండా... నా ఇష్టారాజ్యంగా అన్నట్లు వ్యవహరిస్తే... ఇదే మహిళలు తిరగబడి గద్దె దించేరోజు తొందర్లోనే వస్తుందని ఆమె పేర్కొన్నారు. ఇదేదో రాజకీయ విమర్శనో.. ప్రకటనో కాదు.. జరగబోయే వాస్తవమని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో జరుగుతున్న విషయాలమీద అవగాహన లేకుండా తిరుగుతున్న మీకు వాస్తవాలు తెలియజేస్తున్నాం.. ఇప్పటికైనా స్పందించాలని ప్రొఫెసర్ జోస్న డిమాండ్ చేశారు.

## గోదావరి -కావేరీ నదుల అనుసంధానికి ముందడుగు..

(మొదటి పేజీ తరువాయి)

సెంట్రల్ వాటర్ కమిషన్ సైతం అక్కడ నీటి లభ్యత లేదని చెప్పినట్లు తెలుస్తోంది. నీటి లభ్యతపై ముందుగా అధ్యయనం చేయాలని తెలుగు రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీంతో ఇచ్చంపల్లి దగ్గర నీటి లభ్యతపై స్టడీ చేస్తుంది కేంద్ర జలశక్తి శాఖ. దీని వల్ల నిర్మాణంలోని ప్రాజెక్టులు, నిర్వహణలో ఉన్న ప్రాజెక్టులకు ఇబ్బంది కలగకూడదని ఏపీ, తెలంగాణ స్పష్టం చేశాయి. గోదావరి ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం వాటా వినియోగం పూర్తిగా జరగాలని సూచించాయి.నదుల అనుసం ధానానికి అనుకూలమేనని, తమ రాష్ట్ర అవసరాలు, ప్రాజెక్టులకు ఇబ్బంది కలగకూడదని ఆంధ్రప్రదేశ్ స్పష్టం చేసింది. వరద జలాలనే వినియోగిస్తామన్న ప్రతిపాదన నేపథ్యంలో పోలవరం నుంచి లింక్ చేయాలని ప్రతిపాదించింది. పోలవరం నుంచి తీసుకుంటే బొల్లాపల్లి దగ్గర అడిషనల్ స్టోరేజీకి అవకాశం ఉంటుందని చెప్పింది. ఇదిలావుంటే, తెలంగాణ మాత్రం మిగులు జలాల లభ్యతపై మరోసారి అధ్యయనం చేయాలని తేల్చి చెప్పింది. మిగులు జలాల లెక్క తేలిన తర్వాతనే తరలింపు చేపట్టాలని స్పష్టం చేసింది. నదుల అనుసంధానానికి విముఖం కాదని, తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలగకూడదని చెప్పారు అధికారులు.అనుసంధానంతో ప్రయోజనం పొందే తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి పూర్తి మద్దతు వచ్చింది. తమ వాటాను తేల్చాలని కర్నాటక కోరింది. అనుసంధానంతో కర్నాటకకు పరోక్ష ప్రయోజనం కలగబోతోంది.

# పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి వార్తలు

## పార్స్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ గా కటికల రవికుమార్ నియామకం



గుంటూరు ఫిబ్రవరి 18 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి( పార్స్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కోఆర్డినేటర్ గా కటికల రవికుమార్ నియమితులయ్యారు ఈ మేరకు పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ బహుజన కటికల రవికుమార్ స్టేట్ కోఆర్డినేటర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిడబ్ల్యూసి మెంబర్ సీతామహాలక్ష్మి రవికుమార్ కు అభినందనలు తెలిపారు. కటికల రవికుమార్ నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## బద్వేల్ అసెంబ్లీ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా కత్తి బ్రహ్మయ్య నియామకం



బద్వేల్ ఫిబ్రవరి 18 ప్రజా పాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి బద్వేల్ అసెంబ్లీ విశ్రాంత సంఘం అధ్యక్షుడిగా కత్తి బ్రహ్మయ్య నియమితులయ్యారు . ఈ మేరకు బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ పార్స్ కన్వీనర్ ముండ్లపాటి పిచ్చయ్య ఉత్తర్వులు జారీ చేశారు. కత్తి బ్రహ్మయ్య బద్వేల్ అసెంబ్లీ విశ్రాంత సంఘ అధ్యక్షులుగా రాష్ట్రంలో అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్స్ నేషనల్ కన్వీనర్ కటికల శివభాగ్యరావు బహుజన మరియు సిడబ్ల్యూసి మెంబర్ గూడూరు సీతామహాలక్ష్మి బ్రహ్మయ్య కు శుభాకాంక్షలు తెలిపారు. బ్రహ్మయ్య నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## పార్స్ కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్‌గా మట్టా నాగలక్ష్మి నియామకం



కొత్తపేట ఫిబ్రవరి 18 ప్రజా పాలన ప్రతినిధి : పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గా నియమితులయ్యారు . ఈ మేరకు అసెంబ్లీ నియోజకవర్గ PARS ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆర్డినేటర్ మట్టా వీరబాబు గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. మట్టా నాగలక్ష్మి అసెంబ్లీ కన్వీనర్ గా రాష్ట్రంలో అన్ని పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా, మండలాల్లో నాయకత్వాన్ని తయారు చేయాలని తద్వారా బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్స్ నేషనల్ కన్వీనర్ కటికల శివ భాగ్య రావు బహుజన,పార్స్ సిడబ్ల్యూసి మెంబర్ గూడూరు సీతామహాలక్ష్మి మట్టా నాగలక్ష్మి కు శుభాకాంక్షలు తెలిపారు. నాగలక్ష్మి నియామకం పట్ల పలువురు బహుజనులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రమాణ స్వీకారానికి తరలివెళ్లిన నాయకులు



తల్లాడ, ఫిబ్రవరి 18 (ప్రజాపాలన న్యూస్): వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహకారంతో రెండవ సారి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా శుక్రవారం వైరా మార్కెట్ యార్డ్ లో ప్రమాణ స్వీకారం జరగనుంది. ఈ సందర్భంగా తల్లాడ మండలం టిఆర్ఎస్ నాయకులు స్థానిక మండల పరిషత్ ఆఫీసు వద్దకు చేరుకొని అధిక సంఖ్యలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, జడ్పిటిసి దిరిశాల ప్రమీల, టిఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు వీర మోహన్ రెడ్డి, వెంకట లాల్, నారపోగు వెంకటి, కేతినేని చలపతిరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, పెరిక నాగేశ్వరరావు, డైరెక్టర్లు జవ్వాజి సుబ్బారావు, ఆర్య వైశ్య సంఘం నాయకులు నంబూరు నారాయణరావు, జవ్వాజి నగేష్, సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రుపాలెంనూతన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా యరమల కార్యదర్శి తోట



మధిర ఫిబ్రవరి 18 ప్రజా పాలన ప్రతినిధి ఎర్రుపాలెంమండలం ఎర్ర పాలెం గ్రామం లో విలేకరుల సమావేశంలో శుక్రవారంనాడు ప్రెస్ క్లబ్సమావేశం లో ఏకగ్రీవంగా తీర్మానం తో నూతనంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయులు యరమల శ్రీనివాస్ రెడ్డి కి, తోట సాంబశివరావు కి హృదయ పూర్వక శుభాకాంక్షలు ప్రజా పాలన అండ్ స్నేహ టీవీ విలేకర్ తెలుపుతూ మీరు రాబోయే రోజుల్లో విలేఖర్లకు కుప్రభుత్వం నుండి సంక్షేమ ఫలాలు అందే విధంగా ఉండాలని మనసారా కోరుతూ అభినందనలు తెలుపుతున్న ఎర్రుపాలెం ప్రజా ప్రతినిధులుకాంగ్రెస్ సిపిఐ సిపిఎం బిజెపి టిడిపి ఎమ్మార్పీఎస్ టిఆర్ఎస్ అన్ని పార్టీలు సంఘాలు వివిధ ప్రజా ప్రతినిధులు నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్ష కార్యదర్శుల కు అభినందనలు తెలుపుతున్నారు

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



పాలేరు ఫిబ్రవరి 18 ప్రజాపాలన ప్రతినిధి :నేలకొండపల్లి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు భారత రాజ్యాంగం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాష్ట్రంలోని దళితులను అవమాన పరుస్తూ, రాజ్యాంగానికి దళితులకు సంబంధం ఏమిటని వ్యాఖ్యానించిన సీఎం కేసీఆర్ పై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసుల్లో ఏఎస్ఐ కోడెత్రాచు కు ఫిర్యాదు పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ మహాజన సోషలిస్టు పార్టీ కన్వీనర్ ఒంగోలు ఆనందరావు మాదిగ మాట్లాడుతూ రాజ్యాంగంపై ప్రమాణం చేసి, రాజ్యాంగంలో రాయబడిన హక్కులను బట్టి ముఖ్యమంత్రి అయిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు దళితులకు, రాజ్యాంగానికి సంబంధం ఏమిటి అని మాట్లాడటం అవమానంగా భావించి అతనిపై వెంటనే ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి పగిడికత్తుల ఈదయ్య, తోళ్ల వెంకన్న, పొట్ట పెంజర బాలస్వామి, వడ్లముడి వెంకటేశ్వర్లు, పగిడి కత్తుల సైదులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

# అన్నం సేవలు మరువలేనివి





పాలేరు పిబ్రవరి 18 ప్రజాపాలన ప్రతినిధి:ఖమ్మం రూరల్ మండలం. ఆరెకొడు గ్రామానికి చెందిన నందిని 23సం ,ఆమె భర్త పరుశరాం శుక్రవారం ఉదయం రూరల్ మండలం ముత్తగూడెం దగ్గర సాగర్ కాలవలో భర్త భార్యలు ఇరువురు కాలువలో బట్టలు ఉతుకుతూ ఉండగా ప్రమాదవశాత్తు జారీ కాలువలో పడి చనిపోయినారుభార్య నందిని మృతదేహం పల్లె గూడెం లాకుల వద్ద లభ్యం కాగా , భర్త మృత దేహం లభ్యం కాలేదు ఘటనా స్థలం వద్దకు పోలీసులు చేరుకొని అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా ఖమ్మం నుండి మృతదేహం వద్దకు చేరుకున్న అన్నం పౌండేషన్ అన్నం శ్రీనివాసరావు మరియు సభ్యులు మృతదేహాన్ని పోలీసులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ అన్నం శ్రీనివాసరావు,తో పాటు అన్నం సేవ సభ్యులు దస్తగిరి, శ్రీను, హుస్సేన్, ఇతరులు పాల్గొన్నారు.

## మూడనమ్మకాలపై అవగాహన కల్పించిన డిఎస్పీ ప్రకాష్



రాయికల్ ,18 ఫిబ్రవరి, (ప్రజాపాలన ప్రతినిధి) : రాయికల్ మండలం లోని జగన్నాథ్ పూర్ గ్రామంలో నిన్న అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలోని 8 మంది మాంత్రికుల పై హెచ్చరిక ఫ్లెక్సీని ఏర్పాటు చేస్తూ గ్రామంలోని మాంత్రికులు మంత్రాలు ఆపకపోతే చంపేస్తామని, ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన విషయం జిల్లాలో కలకలం రెపడంతో ఫ్లెక్సీ తో గ్రామ ప్రజల్లో నెలకొన్న ఆందోళన తో జగిత్యాల డిఎస్పీ ఆధ్వర్యంలో ఘటన స్థలికి చేరుకొని పోలీసులు విచారణ చేపట్టారు. డిఎస్పీ ప్రకాష్, ఎస్సై కిరణ్ కుమార్ లు జగన్నాథ్ పూర్ మంత్రాల విషయమై, ఇటిక్యాల వి.ఆర్.ఎ. కుల బహిష్కరణ, భూపతి పూర్ లో కుల బహిష్కరణ విషయాలపై గ్రామస్తులకు మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతిక యుగంలో మూఢనమ్మకాలను విశ్వసించవద్దని మనో ధైర్యం, ఆత్మ స్థైర్యం తో ముందుకు వెళ్ళాలని మూఢనమ్మకాలతో బెదిరింపులకు, భయభ్రాంతులకు, భౌతిక దాడులకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అందరు కలిసి సోదరభావం జీవించాలని అవగాహన కల్పించారు.

## శ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా భజన కళామండలి సహకారంతో క్రికెట్ టోర్నమెంట్



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేది 18ప్రజాపాలన ప్రతినిధి: మంచాల మండలం పరిధిలో ఆరుట్ల గ్రామంలో గ్రామ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ. గ్రామంలో 40సంవత్సరాలుగా కొనసాగుతున్న క్రీడా ఉత్సవాలను ప్రోత్సహిస్తూ క్రీడాకారులు పాల్గొంటున వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు మానసికంగా ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉండాలని క్రీడల్లో ప్రతిభను కనబరిచి కోవాలని క్రీడల్లో పాల్గొని విజేతలు గా గుర్తింపు పొందాలని సర్పంచ్ అన్నారు 40, టీం,ల తోటి కొన సాగుతున్నాయి గెలుపొందిన వారికి శనివారం రోజున ప్రజెంటేషన్ ఇస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువత ముందుకు వచ్చి క్రీడలను జయప్రదం చేయడం కోసం కృషి చేస్తున్నారని ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన( బంటీ )ప్రశాంత్ కుమార్ రెడ్డి



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి తేది 18 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఐ6లక్షల 57వేల రూపాయల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 17మంది లబ్దిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేసిన తెరాస రాష్ట్ర నాయకుల మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, యాచారం మండలం జడ్ పి టి సి చిన్నోడా జంగమ్మ యాదయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ కర్నాటి రమేష్ పచ్చ భాష, ఇబ్రహీంపట్నం మన్సిపల్ మాజీ చైర్మన్ భరత్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఆగపల్లి సర్పంచ్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం ఆగపల్లి గ్రామం లో సర్పంచ్ గోసుల జంగయ్య ను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమ్మొ కుమార్ సస్పెండ్ చేశారు 5.61487 రూపాయలు గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం ఆరోపణలపై సర్పంచ్ ను సస్పెండ్ చేసినట్లు నోటీసు జారి చేశారు ఇచ్చిన నోటీస్ పై సర్పంచ్ విచారణ ఇవ్వాలని కోరారు ప్రస్తుతం ఇంచార్జ్ సర్పంచిగా ఆగపల్లి ఉపసర్పంచ్ బాధ్యతలు అప్పగించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ప్రమాణ స్వీకారం చేసిన వైస్ చైర్మన్, డైరెక్టర్లు..



తల్లాడ, ఫిబ్రవరి 18 (ప్రజా పాలన న్యూస్): వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా తల్లాడకు చెందిన ధూపాటి భద్రరాజు, డైరెక్టర్లుగా ప్రముఖ వ్యాపారవేత్త జవ్వాజి సుబ్బారావు, నూతనకల్లుకు చెందిన నాయుడు శ్రీనివాసరావు శుక్రవారం రాత్రి ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన రావు, ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో వారు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జెడ్పిటిసి దీరిశాల ప్రమీల, తల్లాడ సొసైటీ చైర్మన్ వీరామోహన్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దుగ్గిదేవర వెంకట్ లాల్, జవ్వాజి నగేష్ తదితరులు హాజరైయ్యారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 19, ఫిబ్రవరి 2022

## పర్యావరణ అనుమతుల ప్రహసనాలు

ఎవరైనా సరే తమ విధి నిర్వహణను వేగంగా చేయాలి, ప్రశస్తంగా నిర్వర్తించాలి. అలా చేసినప్పుడే, అదే కర్తవ్య పాలనలో ఉన్న ఇతరుల కంటే మీరు అగ్రగామిగా ఉంటారు. దీక్షాదక్షుడైన కార్యశీలికి అటువంటి హోదా కల్పించే ప్రక్రియే శ్రేణీకరణ (ర్యాంకింగ్). ఇది, వైయక్తిక గౌరవాన్ని కల్పించే మార్గం మాత్రమే కాదు, పని ఉత్కృష్టంగా చేసేందుకు ప్రోత్సాహకం కూడా. మరి కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ అమలుపరుస్తున్న ఒక శ్రేణీకరణ ప్రక్రియ ప్రస్తావిత పరమార్థాన్ని కలిగి ఉందా? వివిధ ప్రాజెక్టులకు పర్యావరణ పరమైన ఆమోదాన్ని ఎంత త్వరగా ఇస్తున్నారన్న ప్రాతిపదికన, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలోని 'పర్యావరణ ప్రభావ అంచనా' బాధ్యతలను నిర్వర్తించే సంస్థలు సదరు విధి నిర్వహణలో ఎంత చురుగ్గా వ్యవహరిస్తున్నదీ నిర్ధారించాలని కేంద్ర మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. తద్వారా ప్రాజెక్టులకు 'అనుమతి' (క్లియరెన్స్) ఇవ్వడం పట్ల మాత్రమే శ్రద్ధ చూపుతామని, అంచనా నాణ్యతను గానీ, పర్యావరణంపై అభివృద్ధి కార్యకలాపాల ప్రతికూల ప్రభావాలను సాధ్యమైనంతగా తగ్గించడంలో సదరు సంస్థల సామర్థ్యాన్ని గానీ పరిగణనలోకి తీసుకోమని చెప్పకనే చెప్పింది. పర్యావరణ ప్రభావ అంచనా (ఇఐఎ) ప్రక్రియను పూర్తి చేసేందుకు తీసుకునే కాలం దాని నాణ్యతను నిర్ధారించే సూచకం ఎలా అవుతుందని మీరు ప్రశ్నించవచ్చు. ఇఐఎ కమిటీలు జవాబుదారులను చేసేందుకు, ప్రాజెక్టుల నిర్మాణంలో అనవసర జాప్యాన్ని నివారించేందుకు మాత్రమే కేంద్ర 'పర్యావరణ' మంత్రిత్వ శాఖ తన నిర్ణయాన్ని ఉద్దేశించిందని కూడా మీరు వాదించవచ్చు. అయితే కార్యనిర్వహణ అంత సరళమేమీ కాదు. వాస్తవమేమిటంటే పర్యావరణ ప్రభావ అంచనా ప్రక్రియను భ్రష్టు పట్టించడంలో ఈ 'శ్రేణీకరణ' ఒక పరాకాష్ఠ. పర్యావరణ ప్రభావ అంచనా ప్రక్రియ 1994లో ప్రారంభమయింది. అప్పట్లో అభివృద్ధి ప్రాజెక్టులు ఇప్పటిలా భారీ సంఖ్యలో ఉండేవి కావు. ఇఐఎ ప్రక్రియను ఎవరూ ప్రశ్నించలేదు. అయితే ఈ శతాబ్ది తొలినాళ్ళ నుంచి అది అపమార్గం పట్టడం ప్రారంభమయింది. 'భవన నిర్మాణ' (బిల్డింగ్) ప్రాజెక్టులను ఈ పరిశీలనా ప్రక్రియలో చేర్చడమే ఆ భ్రష్టత్వానికి నాంది అయింది. నిర్మాణ కార్యకలాపాలు, ముఖ్యంగా భారీ గృహ సముదాయాలు, ప్రాథమిక సదుపాయాలు, వాణిజ్య ప్రాజెక్టులు పర్యావరణంపై పెను ప్రభావాన్ని కలిగిస్తున్నాయనడంలో సందేహం లేదు. నీటి వినియోగం, మురికినీటి పారుదల, ట్రాఫిక్, ఘన వ్యర్థాలు మొదలైనవి సమస్యను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి.'బిల్డింగ్' ప్రాజెక్టులు భారీ సంఖ్యలో పెరిగిపోయినప్పటికీ, ఇతోధికమైన పని భారానికి అనుగుణంగా ఇఐఎ ప్రక్రియను మెరుగుపరచకుండా యథాతథంగా కొనసాగించడంతో సమస్య మరింత జటిలమయింది. ఇది ప్రక్రియ పూర్తిలో తీవ్ర జాప్యానికి, లావాదేవీల ఖర్చు పెరిగిపోవడానికి దారితీసింది. మరింత స్పష్టంగా చెప్పాలంటే అవినీతికి ఆలవాలమయింది. 2006లో కేంద్ర 'పర్యావరణ' మంత్రిత్వ శాఖను వికేంద్రీకరించారు. ఇఐఎ ప్రక్రియ పనులను రాష్ట్రాలకు అప్పగించారు. రాష్ట్రాల స్థాయిలో ఇఐఎ అధికార సంస్థలు ఏర్పడ్డాయి. ప్రాజెక్టులను ఎ, బి, బి1, బి2 తరగతులుగా వర్గీకరించారు. అయినా పర్యావరణ ప్రభావ అంచనా ప్రక్రియ నాణ్యత మెరుగుపడలేదు. అభివృద్ధి ప్రాజెక్టులు పర్యావరణ పరిరక్షణ నిబంధనలకు అనుగుణంగా అమలవడం సకృత్తుగా జరుగుతోంది. ఇఐఎ ప్రక్రియ చాలా సంక్లిష్టమై పోయింది. అసలు దాని రూపకల్పనే లోపభూయిష్టమై, లక్ష్య పరిపూర్తిలో నిష్ప్రయోజనమవుతోంది. ఇది నేను ఎందుకు చెబుతున్నాను? ఇప్పుడు అమల్లో ఉన్న ఇఐఎ ప్రక్రియ ఎంత లోపభూయిష్టంగా ఉందో చూడండి. పర్యావరణ ప్రభావ అంచనా ప్రక్రియ నిర్వహించే కన్సల్టెంట్లకు ప్రాజెక్టు ప్రతిపాదకుడు విధిగా 'చెల్లింపులు' జరపవలసి ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ఆమోదించిన 'టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్' (నిర్ణయం చేయడానికో నివేదించడానికో ఒక వ్యక్తినిగానీ, సంస్థను గానీ విచారణ చేయవలసిందిగా కోరిన అంశాలు. క్లుప్తంగా చెప్పాలంటే విచారణాంశాల పరిధి) ప్రకారం ఆ ప్రక్రియను నిర్వహించవలసి ఉంటుంది. 'ఎ' తరగతి ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వ పరిశీలన పరిధిలోకి వస్తాయి. 'బి' తరగతి ప్రాజెక్టులు రాష్ట్రాల పరిధిలోకి వస్తాయి. ఇవి 'బి1' ప్రాజెక్టులయితే వాటిపై సమగ్ర అంచనా అవసరమవుతుంది. 'బి2' ప్రాజెక్టులయితే వాటిపై అంత వివరమైన అంచనా అవసరముండదు. విచారణాంశాల పరిధిని ఆమోదించిన తరువాత ప్రతిపాదిత ప్రాజెక్టుపై మరిన్ని వివరాలను అడగడమో లేక అసలు దాన్ని తిరస్కరించడమో జరుగుతుంది. ఆ తరువాత ఇఐఎ ప్రక్రియలో, వివిధ రంగాలకు చెందిన కనీసం పన్నెండు మంది నిపుణులు పాల్గొనవలసి ఉంటుంది ముసాయిదా ఇఐఎ నివేదిక ఆంగ్లంలో ఉంటుంది. దాని సారాంశం ప్రాంతీయ భాషలో ఉంటుంది. ఈ నివేదికను ప్రజల పరిశీలనకు నివేదిస్తారు. పిదప బహిరంగ విచారణ ప్రారంభమవుతుంది. స్థానికుల అభ్యంతరాలను వినడం చాలా కీలక విషయం. ఇది జరిగిన తరువాత ముసాయిదా నివేదికను సమీక్షా సంఘానికి పంపుతారు. ఆ కమిటీ మరింత సమాచారాన్ని కోరుతుంది. చివరకు షరతులతో ఆమోదించడమో లేక తిరస్కరించడమో జరుగుతుంది. వాస్తవంగా ప్రతిపాదిత ప్రాజెక్టులను 'తిరస్కరించడమనేది' చాలా చాలా అరుదు. 2015 జూలై 2020 ఆగస్టు మధ్య పరిశీలనలోకి వచ్చిన 3100 ప్రాజెక్టులలో కేవలం మూడు శాతం ప్రాజెక్టులు మాత్రమే సానుకూల సిఫారసులకు నోచుకోలేదు. అవి కూడా మరింత సమాచారంతో తిరిగి సమీక్షకు వస్తాయి. ఈ విధంగా ప్రాజెక్టు ప్రతిపాదకులను, ముఖ్యంగా వివాదాస్పదమైన వాటి విషయంలో మరింత సమాచారాన్ని, మరిన్ని వివరాలను మళ్లీ మళ్లీ కోరుతారు. అంతిమంగా ప్రాజెక్టులకు 'అనుమతి' ఇస్తారు. చాలా వాటి విషయంలో గుప్పెడు షరతులతో అనుమతి ఇస్తారు. వాటిని పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఎవరూ పట్టించుకోరు. తమకేమీ చిక్కులు రాకుండా ఉండేందుకే ముందస్తు జాగ్రత్తగా ఇఐఎ అధికారులు అటువంటి షరతులు విధిస్తుంటారు. సరే, ఒకసారి అనుమతి ఇచ్చిన తరువాత ఆ ప్రాజెక్టు అమలవుతున్న తీరు తెన్నులకు వారి బాధ్యత ఇసుమంత కూడా ఉండదు. ప్రాజెక్టు ప్రతిపాదనలపై తీసుకున్న నిర్ణయం నాణ్యతకు ఇఐఎ అధికారులను బాధ్యులను చేయలేము. అంచనా అనుమతి ఎలా కార్యాచరణలోకి వస్తుందో పరిశీలించేందుకు, పర్యవేక్షించేందుకు పర్యావరణ మంత్రిత్వ శాఖ జాతీయ, రాష్ట్ర కార్యాలయాలలో తగు సిబ్బంది ఉండరు. ఈ అనుమతులు వాయు, నీటి స్వచ్ఛత పరిరక్షణ చట్టాల కింద కాకుండా పర్యావరణ పరిరక్షణ చట్టం కింద ఇవ్వడం గమనార్హం. అసలు పర్యావరణ ప్రయోజనాల పరిరక్షణపై చిత్తశుద్ధి లేకపోవడమే ఈ అపసవ్యతంతటికీ మూలకారణమని చెప్పక తప్పదు. మరి ఈ అపసవ్య పర్యావరణ అనుమతుల వ్యవస్థను సమర్థించడమంటే అభివృద్ధి పేరిట సంభవిస్తున్న పర్యావరణ విధ్వంసానికి మరింతగా దోహదం చేయడమే. సర్వత్రా పర్యావరణ పరిరక్షణ అనేది గర్హనీయంగా ఉపేక్షితమవుతోంది. 'అభివృద్ధి' విచక్షణారహితంగా చోటుచేసుకుంటోంది. మరి ప్రకృతి వైపరీత్యాల ముప్పును తగ్గించడం ఎలా సాధ్యమవుతుంది?

# యూపీ ఓటర్లు ఏం చెబుతున్నారు?



'భారతీయ జనతా పార్టీ ఓట్లను పవిత్ర గోవు నమిలేసింది' అని సమాజ్‌వాది పార్టీ సానుభూతిపరుడు ఒకరు ఉప్పొంగిపోయాడు. అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ ఘోర పరాజయం పాలవుతుందని అతడు గట్టిగా అభిప్రాయపడ్డాడు. పక్షం రోజులుగా నేను ఉత్తరప్రదేశ్‌లో పర్యటిస్తున్నాను. సభలు, సమావేశాలు, ఉపన్యాసాలు, పత్రికా గోష్ఠులు – నిర్వర్తిస్తూనే, వీలు చిక్కించుకుని అపరిచితులతో ఎన్నికల వ్యవహారాలపై పిచ్చాపాటీ జరుపుతూ వస్తున్నాను. గతంలో నేను వృత్తిరీత్యా ఎన్నికల సర్వేలు నిర్వహించినవాణ్ణి కదా. కనుక ఇప్పుడు, ప్రజల మనోభావాలను తెలుసుకునే ప్రయత్నంలో భాగంగా అపరిచితులతో సంభాషణలు ఒక 'క్షేత్రీయ కార్యక్రమ'మే. 'మనసులో మాట'ను ఉన్నది ఉన్నట్లుగా సామాన్యులు గాక మరెవరు చెబుతారు? నా ఈ నిర్దిష్ట లక్ష్యపూరిత సంభాషణలు, శాంపిల్ సర్వేకు గానీ ఎగ్జిట్‌పోల్స్‌కు గానీ ప్రత్యామ్నాయం కాదు. అయినా అంతిమ ఫలితాన్ని నిర్ణయించడంలో ప్రభావితం చేస్తున్న అంశాలు ఏమిటో అర్థం చేసుకునేందుకు నేను ఉత్సాహంగా, శ్రద్ధాసక్తులతో సంభాషణలను కొనసాగిస్తూనే ఉన్నా. 'చిన్నాన్నా, నాకు టోకెన్ నంబర్ 272 వచ్చింది, నమ్మగలరా?' అని నా మిత్రుని కుమారుడు నాతో అన్నాడు. ప్రముఖ కార్మిక నేత, హింద్ మజ్దూర్ సభ నాయకుడు త్రిపాఠీజీ గృహంలో ఈ ప్రశ్న నాకు ఎదురయింది. కొవిడ్ రెండో ఉధృతి కాలంలో కాన్పూర్‌లో త్రిపాఠి కన్నుమూశారు. నోయిడాలో సాఫ్ట్‌వేర్ నిపుణుడుగా ఉద్యోగం చేస్తున్న అతని కుమారుడు, 2021 ఏప్రిల్ 25న తండ్రి అంత్యక్రియల సందర్భంగా ఎదురయిన అనుభవాలను వివరిస్తూ నన్ను ఈ విధంగా ప్రశ్నించాడు. ఆ రోజు కాన్పూర్‌లోని 14 ఘాట్లలో, ప్రతి ఒక్కదాని వద్ద 400 దాకా, మొత్తం మీద కనీసం 3000 నుంచి 4000 మందిని దహనం చేశారు. ఆ మరుసటి దినం ఉదయం వార్తాపత్రికలు కాన్పూర్‌లో క్రితం రోజు 40 కొవిడ్ మరణాలు మాత్రమే సంభవించాయని వెల్లడించాయి! ఆ దిగ్భ్రాంతి నుంచి త్రిపాఠి కుమారుడు ఇప్పటికీ తేరుకోలేదు. 'ఇక్కడ నాకు తెలిసిన ప్రతి కుటుంబమూ ఆ దుర్దినాలలో భయానక అనుభవాలకు లోనయింది. అయితే ఇప్పుడు ఈ ఎన్నికల సమయంలో ఎవరూ వాటి గురించి మాట్లాడడం లేదు. నాయకులను అడగవలసిన ప్రశ్నలను అడగడం లేదు' అని నా మిత్రుని కుమారుడు వాపోయాడు. అవును. పక్షం రోజులుగా నేను మాట్లాడిన వందలాది వ్యక్తులలో ఏ ఒక్కరు కూడా మరొకరు పురిగొల్పకుండా కొవిడ్ గురించి ప్రస్తావించలేదు. ఉత్తరప్రదేశ్‌లో కొవిడ్ మరణాలు హీనపక్షం ఐదు నుంచి పది లక్షల మధ్య ఉంటాయి. ఇంత ఘోరం చోటు చేసుకున్న ఏడాదిలోగానే ఎన్నికలు వచ్చినందున ఆ విషాదం రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకోవాలి. అయితే అలాంటిదేమీ లేదు. ప్రతిపక్షాలు సైతం ఆ విషయం ప్రస్తావించడమే లేదు. సరే, కొన్ని అప్రధాన అంశాలకు ఎన్నికల ప్రచారంలో అగ్ర ప్రాధాన్యం సమకూరేలా చేసేందుకు బీజేపీ సహజంగానే ఆరాటపడుతోంది. అయితే ఏ ఒక్కరూ కాశీ విశ్వనాథ్ ఆలయానికి సరికొత్త వెలుగు జిలుగులను వెలయించడం గురించి మాట్లాడడమే లేదు. అయోధ్య లేదా మథుర విషయంలో కూడా ప్రజల వైఖరి అదే విధంగా ఉంది.

విస్మయకర విషయాలూ తెలుసుకున్నాను. ఢిల్లీ పొరుగున ఉన్న దాదరికి ప్రయాణించాను. మార్గ మధ్యంలో యూపీలో వివిధ నిర్మిత, నిర్మాణాన్ని సగం పూర్తి చేసుకున్న పలు నగరాలను – (వీటన్నింటినీ నోయిడా అనే ఉమ్మడి అంత్యనామంతో పిలుస్తున్నారు)– చూశాను. చెప్పవచ్చిందేమిటంటే, ఈ ప్రాంతంలో ఒక సున్నిత అంశంపై భారతీయ జనతాపార్టీ ఆత్మరక్షణలో పడింది! కొన్ని నెలల క్రితం యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రాజా మిహిర్ భోజ్ (గుర్జార్ రాజవంశానికి చెందిన క్రీ.శ. 9వ శతాబ్ది పరిపాలకుడు) శిలా విగ్రహం నెలకొల్పింది. అయితే విగ్రహ ఫలకంపై 'గుర్జార్' అనే పదం లేదు. మిహిర్ భోజ్‌కు జరిగిన ఈ గౌరవ హాని పట్ల ఆధిపత్య వర్గమైన గుర్జార్లు (లేదా గుజ్జర్లు) తీవ్ర మనస్తాపం చెందారు. తమ సామాజికవర్గ చారిత్రక ప్రముఖుడి పట్ల ఆదిత్యనాథ్ ప్రభుత్వం అమర్యాదకరంగా వ్యవహరించిందని ఆగ్రహించారు. యూపీ అసెంబ్లీ ఎన్నికల ప్రథమ దశలో ప్రభావశీల అంశాలలో ఇదీ ఒకటి. సమాజ్‌వాది పార్టీ మిత్రపక్షం రాష్ట్రీయ లోక్‌దళ్ అధినేత జయంత్ చౌదరి ఈ అంశాన్ని తమ పార్టీకి అనుకూలంగా మలుచుకున్నారు. జెవార్ విమానాశ్రయానికి గుర్జార్ రాజా మిహిర్ భోజ్ విమానాశ్రయంగా పునఃనామకరణం చేస్తామని జయంత్ ప్రకటించారు. పశ్చిమ యూపీలో ప్రతి ఒక్కరూ గూండాగిరీ గురించి మాట్లాడడం కద్దు. యోగి ప్రభుత్వ విజయాలలో గణనీయమైనది 'బెహెన్–బేటీయోంకి సురక్షా' (అక్కాచెల్లెళ్లు, కుమార్తెల భద్రత) అని బీజేపీ మద్దతుదారులు ప్రచారం చేస్తున్నారు. మరి సమాజ్‌వాది పార్టీ ప్రభుత్వ హయాంలో ఆడపడుచులకు అటువంటి రక్షణ కొరవడిందా? అవుననే సమాధానం వెన్వెంటనే వస్తుంది. మరింత నిశితంగా ప్రశ్నించాను. మీ ప్రాంతంలో మహిళలకు రక్షణ కొరవడిన సంఘటన ఏదైనా చోటు చేసుకుందా?– అని. ఎంతోమంది గుర్తు చేసుకోలేకపోయారు, సమాధానం చెప్పడంలో తడబడ్డారు. అయినప్పటికీ గూండాగిరీ ఒక పెద్ద సమస్యే, సందేహం లేదు. ఆదిత్యనాథ్ పాలనలో శాంతిభద్రతల పరిస్థితి బాగుపడిందనే మాట వినిపిస్తుంది కదూ. నిజానికి అదొక మృదూక్తి మాత్రమే. 'ముస్లింలను ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచారు' అనే విషయాన్ని గౌరవప్రదమైన భాషలో చెప్పడమే అది! 'శీతాకాలంలో పావురాలు ఒక ప్రదేశంలో నిశ్చలంగా ఉండిపోయినట్లుగా, ముస్లింలు గత ఐదు సంవత్సరాలుగా నిశ్చలంగా, నిష్క్రియాపరత్వంతో ఉండిపోయారు' అని పలువురు పేర్కొన్నారు. ఆ ఉపమానం నన్ను బాగా కదిలించివేసింది. తమ మనుగడకే క్లిష్ట పరిస్థితులు దాపురించినందువల్లే ముస్లింలు వర్తమానం పట్ల భయంతోనూ, భవిష్యత్తు పట్ల ఆశతోనూ అలా ఉండిపోయారని చెప్పక తప్పదు. ప్రచారం ఉధృతమవుతున్న కొద్దీ 'ముస్లింలను ఎక్కడ ఉంచాలో అక్కడ ఉంచామన్న' విషయాన్ని మరే అంశం కంటే కూడా ఎక్కువగా బీజేపీ ఉపయోగించుకుంటోంది. అయితే పశ్చిమ యూపీ నుంచి మధ్య యూపీకి ప్రయాణిస్తున్న కొద్దీ ఈ ప్రచారాంశం ప్రభావం అంతకంతకూ తగ్గిపోయిన వైనం కనిపించింది. ప్రతి ఒక్కరు ద్రవ్యోల్బణ ప్రభావాల గురించి చికాకు చూపారు. వంటగ్యాస్, పెట్రోల్ ధర పెరిగిపోవడం వారిని అమితంగా వేధిస్తోంది. అయితే ఈ ధరల పెరుగుదల ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అంశం కాదు. ఎందుకని? ధరల పెరుగుదలకు మోదీ, యోగి బాధ్యులని నిందించిన ప్రతి ఇద్దరికీ విరుద్ధంగా దేశ ఆర్థికాభివృద్ధికి ధరల పెరుగుదల ఆవశ్యకమని వాదించిన వారు ఒక్కరైనా ఉన్నారు. నిరుద్యోగం గురించి మాట్లాడిన వృద్ధులు, మధ్య వయస్కులు 'అదొక సహజ యథార్థం' అని సరిపుచ్చగా ప్రభుత్వోద్యోగాలకు ఆరాటపడుతున్న విద్యావంతులు మాత్రం ఎన్ని ఖాళీలను భర్తీచేయవలసి ఉందో గడగడా చెప్పారు. ఉద్యోగ పరీక్షలు నిర్వహించడం లేదని, నిర్వహించినప్పుడు క్వశ్చన్ పేపర్స్ లీక్ అవుతున్నాయని, ఇంటర్వ్యూలకు ముందే ఎవరిని ఎంపిక చేయాలో నిర్ణయమైపోతున్నదని కూడా ఆక్రోశించారు. ప్రతి ఒక్కరూ కోటేదార్ (ప్రజా పంపిణీ వ్యవస్థ దుకాణ డీలర్) నుంచి తాము పొందుతున్న అదనపు నిత్యావసరాల లబ్ధి గురించి మాట్లాడారు. కొవిడ్ కాలంలో తమకు నిత్యావసరాల పంపిణీ సంతృప్తికరంగానూ, వివక్షా రహితంగానూ జరిగిందని అంగీకరించారు. ఈ ఉపకారం ఎన్నికలలో ఎలాంటి ప్రభావాన్ని చూపుతుందనేది స్పష్టంగా తెలియదు. యోగి ప్రభుత్వ సుపరిపాలనకు, మతరహిత ప్రవర్తనకు ఈ నిత్యావసరాల ఉదార పంపిణీయే తార్కాణమని బీజేపీ మద్దతుదారులు అంటున్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే నిత్యావసర సరుకులను అదనంగా పంపిణీ చేస్తున్నారని బీజేపీయేతరులు అంటున్నారు. మళ్లీ పవిత్ర గోమాత వద్దకు వద్దాం. మీరు ఏ రైతుతోనూ ఆవుల గురించిన, మరీ ముఖ్యంగా వాటి వల్ల తమ పంటలకు సంభవిస్తున్న నష్టం ప్రస్తావన రాకుండా ఐదు నిమిషాలు కూడా మాట్లాడలేరు. అవి తమకొక బెడదగా పరిణమించాయని, వాటి వల్ల తమ పంటలకు ఎనలేని నష్టం వాటిల్లుతున్నదని వాపోని రైతు ఒక్కడూ కనిపించడు. ఎంతో ఖర్చు పెట్టి పొలాల చుట్టూ ముళ్ళ కంచె వేయించినా, ఆకలిగొన్న ఆవులు, ఎద్దులు ఆ కంచె దూకి వస్తున్నాయని పలువురు రైతులు చెప్పారు. తమ పంటలను రక్షించుకోవడానికి శీతాకాలం రాత్రుళ్లలో కూడా పొలంలోని మంచెపైనే ఉండవలసివస్తున్నదని ఎంతోమంది లబలబలాడారు. ఈ పరిస్థితికి కారణమేమిటి? గో వధ నిషేధం. దీనికితోడు గోరక్షణ నిఘా బృందాల పుణ్యమా అని యూపీలో పశువుల క్రయవిక్రయాలు నిలిచిపోయాయి. పశువుల మార్కెట్లు మూతపడ్డాయి. ఎద్దులు, ముసలి గోవులను రైతులు పోషించలేకపోతున్నారు. గోశాలలు ఉన్నది –చాలవరకు కాగితాలపైనే. నిజంగా ఉన్నచోట కూడా అవి అవినీతికి నెలవులు మాత్రమే. బీజేపీ మద్దతుదారులు సైతం గోరక్షకులమని చెప్పుకోవడానికి సిగ్గుపడిపోతున్నారు. వందలాది ఆకలిగొన్న, పొగరుబోతు ఆవుల, ఎద్దుల బృందాలు గ్రామీణ యూపీ అంతటా ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారమేమిటి? గోశాలలోని పరిస్థితులను మెరుగుపరచడం, పశువుల వ్యాపారాన్ని అనుమతించడం, మాంస క్రయవిక్రయాలను పునరుద్ధరించడమే. యూపీ ఎన్నికల్లో పార్టీల జయాపజయాలను ప్రభావితం చేసే సమస్యేమిటి? 'ఇష్యూ కుచ్ హోతా నహీ హై. ఇష్యూ బనానే సె బన్తా హై' అన్నాడు ఒక గ్రామీణుడు. సమస్యలు వాటికవే ఉండవు. మీరు వాటిని ఎలా చూస్తారనే దానిపై అంతా ఆధారపడి ఉంటుంది. యూపీ ఎన్నికలను ప్రభావితం చేస్తున్న అంశాలను తెలుసుకోవడానికి మార్చి 10 వరకు వేచి ఉండాలని నిర్ణయించుకున్నాను. ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు సాయంత్రం టీవీ చర్చలు ఎలా జరుగుతాయో ఊహించాను. ప్రజల తీర్పు సూచిస్తున్నదేమిటనే విషయంపై వాదప్రతివాదాలు జరుగుతాయి. నాకు మాత్రం ఒక వాక్యం స్ఫురించింది: 'మాండేట్ కుచ్ హోతా నహీ హై, మాండేట్ బనానే సె బన్తా హై'.

## ఎవరిదీ చరిత ?

ఎవరిదీ చరితా !
ఎవరిదీ భవితా ?
సాగుమట్టికి పట్టం గట్టిన
సాలుపోసిన చేతులెవరివి?
దుక్కి పశువుల కాలిముద్రల్లో
దు:ఖం మరచిన కన్నులెవరివి?

మూగచూపులను ముద్దుగ చూసే
రాగ భావాల ప్రేమలెవరివి?
సింధునగరిలో ఎద్దు కొమ్ములకు
ముద్దుపెట్టిన పెదవులెవరివి?

ఎర్రటి ఎండా.. నల్లని మేఘం
రాగం తీసిన చల్లని గాలి
మెరుపూ, ఉరుమూ సంరంభంలో
చినుకుల.. జల్లుల చిత్రపు నడక!
గలగల జలజల నవ్వులలోన
వేకువ వెన్నెల విత్తన శిశువు!
కిలకిల కిలకిల మొలకల నవ్వులు
మట్టికి వెలుతురు.. రైతుకు సంపద!

కత్తులెప్పుడూ దుక్కులు దున్నవు
అణచివేతలో మొక్కలు మొలవవు!
శాసనాలలో ఆకుపచ్చని
వాసనలెప్పుడూ పరిమళించవు!
నేలపొరలలో విరిసిన చరితిది
వేల తరాలు మురిసిన చరితిది!
హలాలు దున్నిన పొలాల చరిత
పొలాల పండిన పంటల చరిత!

మట్టిబెడ్డల్లో పుట్టిన అన్నం
కళ్లకు గట్టిన కథనం చరిత!
మారని చరిత మార్చని చరిత
పరిశీలిస్తే ప్రపంచ చరిత!

## అంతిమ సేవల్లో ..!

భుజాలపై శవాలు మోసిన
ఆ నలుగురికీ నమస్కరిస్తున్నా..!
రక్తం పంచుకు పుట్టిన వాళ్ళు,
వరసలు కలుపుకున్న బంధువులు,
చేతిలోన చెయ్యేసి వాగ్దానం చేసిన
ప్రాణ స్నేహితుల పరంపర
చివరికి ప్రాణభయంతో నేను సైతం,
కుచించుకు పోయిన చోట–
ఆకాశమంత విశాలమైన మనసుతో
అవనిపై అంతిమ సేవల్లో మునిగిన
ఆ నలుగురికీ సలాము చేస్తున్నా..!

పాశాలు అరచేత బట్టుకుని
చివరి చూపును, చిట్టచివరి స్నానాన్ని
నోచుకోని వాళ్ళు
తల్లీ తండ్రి, అన్నా తమ్ముడు, అక్కా చెల్లి
బతుకు బంధాలన్నీ క్షణంలో తెగిపోయి
అనాధలుగా మిగిలిన పార్థివ దేహాల్ని
స్వీయ చేతుల్తో స్పర్శించి, స్వయంగా
అలంకరించి
సరిహద్దు సైనికుడు తుపాకీ ఎత్తుకున్నట్టు
ఎంత గర్వంగా భుజానికెత్తుకుంటారో?
పంచభూతాల్లా మీకు
కులమతాల్లేవనటానికి
మీరు చేసే దహన, ఖనన సంస్కార
క్రియలే సాక్ష్యం
మేమున్నామంటూ మీరు రాక పొయ్యుంటే
నగరాలు, పల్లెలు ప్రత్యక్ష శ్మశానాలయ్యేవి
జీవనదుల తీరాల్లో ఇసుక దిబ్బలన్నీ
సమాధులై అవతరించేవి
కులం–మతం, కల–నిజం, పాలూ–
నీరని
నిరూపించిన మీకు హృదయ చాలనం
చేస్తున్నా!

## వైర్‌లెస్ నెక్‌బ్యాండ్ స్పీకర్లు, వైర్‌లెస్ ట్రాన్స్మిటర్‌లను లాంచ్ చేసిన సోనీ ఇండియా



SRS-NB10 SRS-NS7 WLA-NS7

విజయవాడ,ప్రజాపాలన: బెస్ట్ ఆడియో అనుభూతిని అందించే నిబద్ధతతో, సోనీ రెండు కొత్త వైర్?లెస్ నెక్?బ్యాండ్ స్పీకర్లు ఎస్ఆర్ఎస్-ఎన్బి10, ఎస్ఆర్ఎస్-ఎన్ఎస్7లను ఒక కొత్త సౌకర్యవంతమైన, స్మార్ట్ డిజైన్?లో ప్రకటించింది. కొత్త ఎస్ఆర్ఎస్-ఎన్బి10 అనేది రోజంతా పూర్తి సౌకర్యంగా మిమ్మల్ని కాన్ఫరెన్స్ కాల్స్ తీసుకోవడానికి, సంగీతం వినడానికి, అటూ ఇటూ నడవడానికి అనుమతిస్తుంది. డబ్ల్యుఎన్ఏ-ఎన్ఎస్7 వైర్?లెస్ ట్రాన్స్మిటర్?తో పాటు ఎస్ఆర్ఎస్-ఎన్ఎస్7, లీనం అయ్యే డాల్బీ అటామస్ ఎనేబుల్ చేయబడిన వ్యక్తిగత సినిమా సౌండ్ అనుభవాన్ని అందిస్తుంది , ఇది ఎస్ఆర్ఎస్-ఎన్ఎస్7తో వంటి అదే అనుభవాన్ని పొందడం కోసం డబ్ల్యుహెచ్-1000ఎక్స్ఎం3, డబ్ల్యుహెచ్-1000ఎక్స్ఎం4, డబ్ల్యుహెచ్-ఎక్స్బి700, డబ్ల్యుఐ-1000ఎక్స్ఎం2తో కూడా పనిచేస్తుంది.

## నండూరి వెంకట రమణ మృతి పార్టీకీ తీరని లోటు..

### నండూరి వెంకట రమణ పార్థివదేహానికి నివాళులర్పించిన జక్కంపూడి రాజా...



రాజమహేంద్రవరం: సిటీ ప్రజాపాలన ప్రతినిధి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్రాహ్మణ సంఘ పెద్దలు నండూరి వెంకట రమణ (కేబుల్ రమణ ) మరణ వార్త వినగానే నన్ను ఎంతో కలచివేసిందని రాజానగరం శాసన సభ్యులు జక్కంపూడి రాజా పేర్కొన్నారు. రాజమహేంద్రవరం సీతంపేట జమిందారు మెట్టపై స్వగృహం వద్ద ఆయన పార్ధివ దేహాన్ని సందర్శించి పూలవమాలలు వేసి నివాళులు అర్పించారు.నండూరి వెంకటరమణ తో తమ కుటుంబానికి ఎన్నో ఏళ్ల అనుబంధం ఉందని అయిన మరణం మా కుటుంబానికి తీరని లోటున్నారు.ఏప్పుడు ఎదురైనా ఎంతో ఆప్యాయంగా అందర్నీ పలకరించే వారిని,నిరంతరం పార్టీ కోసం కష్టపడే మంచి మనిషిని మనం కోల్పోవడం దురదృష్టకరమన్నారు. నండూరి వెంకట రమణ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని కోరుకుంటున్నామని తెలిపారు.

## విజ్ఞాన్‌లో మెగా రక్తదాన శిబిరం



పొన్నూరు ఫిబ్రవరి18( ప్రజా పాలన ప్రతినిధి) :చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం విద్యార్థులు మెగా రక్తదాన శిబిరం నిర్వహించారని వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. వర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విభాగం వారు గుంటూరులోని నీడ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జి వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కేవీ క్రిష్ణకిషోర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి రెండు సెకన్లకు ఎక్కడో ఓ చోట ఎవరో ఒకరికి రక్తం అవసరం అవుతూనే ఉన్నదని తెలిపారు. విద్యార్థులు తాము రక్తదానం చేయడంతోపాటు మిత్రులను కూడా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు మాట్లాడుతూ రక్తదానం చేశాక శరీరం తాను కోల్పోయిన రక్తాన్ని 48 గంటల్లోగా తిరిగి భర్తీ చేసుకుంటుందని వెల్లడించారు. రక్తాన్ని కృత్రిమంగా తయారుచేయలేమని, ఎవరైనా దానం చేస్తేనే లభిస్తుందని వెల్లడించారు. ప్రమాదాల సమయంలో బాధితులకు రక్తం అవసరం ఎంతో ఉంటుందని చెప్పారు. రక్తదానం వల్ల నేడు ఎంతో మందిని వైద్యులు బతికించగలుగుతున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన 326 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.

## ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టాలి



నరసాపురం, ఫిబ్రవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పేదలందరికీ ఇల్లు పథకం అమలులో భాగంగా శుక్రవారం స్థానిక కోటవద్దపాలెంలోని 4 వ సచివాలయంలో మునిసిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్ హౌసింగ్ శాఖ అధికారులతో కలిసి లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో 8వ వార్డు కౌన్సిలర్ బర్రి జయరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, కౌన్సిలర్ బర్రి జయరాజులు మాట్లాడుతూ నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమం ప్రతి పేదవాడికి ఒక వరంలాంటిదని అన్నారు. ఇల్లులేని ప్రతి పేదవాడి గుండెల్లో ముఖ్యమంత్రి జగన్ నిలిచిపోతారని అన్నారు. ప్రతి లబ్ధిదారుడు వారికి ఇచ్చిన స్థలములో ఇంటిని నిర్మించుకొనుటకు రుణ సదుపాయం కూడా అందిస్తుందని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకొని త్వరితగతిన ఇళ్లను నిర్మించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కేసరి గంగరాజు, కావలి నాని, గృహనిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ సి.హరికిరణ్



పి గన్నవరం ప్రజా పాలన ప్రతినిధి :పి గన్నవరం మండలం నరేంద్రపురం గురుకుల పాఠశాలకు వెళ్లే రోడ్డు స్కూల్ ఆవరణలో నెలకొన్న తాగునీరు మరియువివిధ సమస్యలపై వర్షాకాలం రాకుండానే రోడ్లు వేయాలని పిల్లల సమస్యలు పరిష్కరించాలని మమత స్వచ్ఛంద సేవా సంఘం సభ్యులు కోరుకొండజాన్ మరికొంత మంది గ్రామస్థులు పత్రిక మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారాసమస్యలు తెలియజేయగా తూర్పుగోదావరిజిల్లా కలెక్టర్ సి.హరికిరణ్ స్పందించిపాఠశాలల సమస్యలు పరిశీలించి నివేదికపంపించాలనిపి. గన్నవరం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఐ.ఇ.కుమార్ కు ఆదేశాలు జారీచేశారని కుమార్ తెలియజేశారు ఈసందర్భంగా ఎంపిడివో కుమార్ పంచాయతీరాజ్ జె.ఇ.కె.వి.కృష్ణంరాజు పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను వారి అవసరాలను పాఠశాల ప్రిన్సిపల్ వి. నాగేశ్వరరావుని అడిగి తెలుసుకున్నారు ఎంపిడివో కుమార్ విద్యార్థులతో మాట్లాడుతూమీయొక్క సమస్యలురోడ్డు.తాగునీరు ఆర్వోప్లాంట్ ప్రహరీ గోడ నిర్మాణంవంటి సమస్యలపై జిల్లాకలెక్టర్ వారికి నివేదికను అందించి మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలియజేశారు విద్యార్థులందరూచక్కగా చదువుకుని.ప్రభుత్వం కల్పించేవసతులు వినియోగించుకోవాలని తెలియజేశారుఈ కార్యక్రమంలోగ్రామపెద్దలు బీరబాపూజీ వర్క్ఇన్స్పెక్టర్ నారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అత్యంత ఆప్తుడిని కోల్పోయాం....

### నండూరి వెంకట రమణ మృతి వైస్సార్సీపీ పార్టీకీ తీరని లోటు..

### నండూరి వెంకట రమణ పార్థివదేహానికి నివాళులర్పించిన మార్గాని భరత్ ...



రాజమహేంద్రవరం సిటీ ప్రజా పాలన ప్రతినిధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, బ్రాహ్మణ సంఘ పెద్దలు నండూరి వెంకట రమణ గారు (కేబుల్ రమణ గారు) మరణ వార్త వినగానే నన్ను ఎంతో కలచివేసిందని రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు వైస్సార్సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్ శ్రీ మార్గాని భరత్ పేర్కొన్నారు.రాజమండ్రి సీతంపేట జమిందారు మెట్టపై స్వగృహం వద్ద ఆయన పార్ధీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నండూరి వెంకటరమణ తో మంచి అనుబంధం ఉందని అయిన మరణం వైస్సార్సీపీ కి తీరని లోటున్నారు. ఆప్యాయంగా అందర్నీ పలకరించే వారిని,నిరంతరం పార్టీ కోసం కష్టపడే మంచి మనిషిని మనం కోల్పోవడం దురదృష్టకరమన్నారు. నండూరి వెంకట రమణ పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని కోరుకుంటున్నామని తెలిపారు.

## జిల్లా విభజన అభ్యంతరాలపై కలెక్టర్ను కలిసిన సిపిఐ జిల్లా బృందం



కాకినాడ: ప్రజాపాలన ప్రతినిధి :రాష్ట్ర ప్రభుత్వం తూర్పు గోదావరి జిల్లాను మూడు జిల్లాల గా చేయడం వాటిపై అభ్యంతరాలను సలహాలను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం గురువారం జిల్లా కలెక్టర్ ను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ మీరు ఇచ్చిన సూచనలు అభ్యంతరాలను రాష్ట్ర ప్రభుత్వానికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.అనంతరం జిల్లా కార్యదర్శి మధు మాట్లాడుతూ కోనసీమ ప్రజల చిరకాల వాంఛ అయినా కోనసీమ జిల్లాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాగా నామకరణం చేయాలని ఆయన కోరారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడలో కలపాలని ,మండపేట నియోజకవర్గాన్ని రాజమండ్రిలో కలపాలని మధు డిమాండ్ చేశారు.ఆలమూరు ,గోకవరం మండలాలను రాజమండ్రి జిల్లాలో కలపాలని మధు కోరారు .రంపచోడవరం నియోజకవర్గాన్ని పాడేరు జిల్లాలో కలపడం వల్ల గిరిజనులకు బహు దూరం అవుతుందని దీనివల్ల గిరిజన ప్రజలు ఇబ్బందులు పడతారని కావున రంపచోడవరం నియోజకవర్గంన్ని ప్రత్యేక జిల్లాగా చేయాలని మధు కోరారు .రంపచోడవరం జిల్లాను తక్కువ దూరం అవుతుందని రాజమండ్రిలో పొరపాటున కలగకూడదని ఎందుకంటే గిరిజనుల మీద గిరిజనేతరుల పెత్తనం ఉండకూడదని కాబట్టి రంపచోడవరం న్నీ జిల్లా గా చేయాలని మధు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే సత్తిబాబు (అమలాపురం ),తోకల ప్రసాద్ (ఏ ఐ టి యు సి కార్మిక రంగం ),పి రాము (రామచంద్రపురం), జి లోవ రత్నం (కాకినాడ పార్లమెంటరీ )తదితరులు ఉన్నారు.

## ఎస్సీ ఎస్టీ పథకాలను ప్రభుత్వం వెంటనే పునరుద్ధ రించాలి :మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ ఫిబ్రవరి 18 ప్రజాపాలన ప్రతినిధి: మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య ఆమె కార్యాల యంలో పత్రికా ముఖంగా మాట్లాడుతూఎస్సీ ఎస్టీ ల ఓట్లతో అధికారం లోకి వచ్చానని చెప్పుకొనే ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అదే ఎస్సీ ఎస్టీ లకు చెందిన 25 పథకాలను రద్దు చేసి వారిని వెన్నుపోటు పొడిచా డనిఎద్దేవాచేశారుస్వాతంత్ర్య వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీల సంక్షేమ ఆర్థిక విద్యాభివృద్ధి కోసం అమలు చేస్తున్న దాదాపు 25 పథకాలను వై సిపి ప్రభుత్వం రద్దు చేసి ఆ డబ్బులను నవ రత్నాల కు మళ్లించి రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారన్నారు. ఈ పథకాలు అమలు కాకపోవడంవల్ల స్వ యం ఉపాధిలేక ఎస్సీ ఎస్టీ ఉపాధికోసం పక్క రాష్ట్రా లైన తెలంగాణ, తమిళనాడు వలస కూలీలుగా, పై చదువులు చదవలేక యువత జీవితాలను మధ్యలో నే ఆగిపోతున్నారన్నారు.తెలుగుదేశం ప్రభుత్వం అ ధికారంలో ఉన్నపుడు దేశంలోనే ఏ రాష్ట్రము చేయ నంతగా ఎస్సీ ఎస్టీ ల సంక్షేమానికి నిధులు కేటాయిం చి అభివృద్ధి చేసామన్నారుముఖ్యమంత్రి జగన్మోహ రెడ్డి రద్దు చేసిన అన్ని పథకాలను వెంటనే పునరు ద్ధరించాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేసా రు.

## రూ.6 లక్షల విలువ కలిగిన వ్యవసాయ ఉత్పత్తులు నిలుపుదల



పొన్నూరు ఫిబ్రవరి18( ప్రజాపాలన ప్రతినిధి) :జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాల మేరకు పొన్నూరు పట్టణంలో శుక్రవారం ఎరువులు, పురుగు మందుల షాపులను వ్యవసాయ అధికారులు తనిఖీ చేశారు. తనిఖీలలో ఏ డి ఏ సిహెచ్ తిరుమల దేవి , సహాయ సంచాలకులు అమల కుమారి, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలో లక్ష్మి నాగార్జున ఫెర్టిలైజర్స్ షాపు నందు సరైన పత్రాలు లేనందున ఎఫ్ ఎన్ సి కంపెనీకి చెందిన ఆరు లక్షల విలువైన ఉత్పత్తులను నిలుపుదల చేశారు. డీలర్లు తప్పనిసరిగా ఓ ఫారం ఐపీసీ లైసెన్సును కలిగి ఉండాలని అధికారులు సూచించారు. లైసెన్స్ తప్పనిసరిగా తీసుకుని క్రయ, విక్రయాలు జరపాలని లేనిచో ఉత్పత్తులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలానే ఎమ్మార్పీ ధరలకు ఎరువులు, పురుగు మందులు అమ్మకాలు జరపాలని షాపు ముందు ధరల పట్టిక ఏర్పాటు చేయడంతోపాటు తప్పనిసరిగా వినియోగదారులకు బిల్లు రసీదు ఇవ్వాలని సూచించారు. తనిఖీలలో ఏవో. సత్యానంద్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక మట్టి రవాణా అడ్డుకున్న గ్రామస్తులు

### అటుగా వెళ్తున్న నాదెండ్ల మనోహర్ వీరికి మద్దతు



పి గన్నవరం : ప్రజా పాలన ప్రతినిధి: పి.గన్నవరం మండలం యర్రంశెట్టి వారి పాలెం గ్రామం లో సుమారు పదహారు వందల మంది ప్రజలు నివసిస్తున్నారు. ప్రభుత్వం కల్పించిన %=బొ% స్కీమ్ ద్వారా వచ్చేటటువంటి త్రాగునీరు గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం సరిపడక గ్రామపంచాయతీ ఏర్పాటు చేసినటువంటి త్రాగునీటి పైప్ లైన్ నిర్వహణ పనులకు అక్రమ ఇసుక మట్టి రవాణా మూలంగా పనులకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారు. అక్రమ ఇసుక మట్టి రవాణాను యర్రంశెట్టి వారి పాలెం గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మహిళలు గ్రామ ప్రజలు అడ్డుకుని ధర్నా నిర్వహించారు. దీనిలో భాగంగా గతంలో మత్స్యకారులు బాగోగులు నిమిత్తం సీఎం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో మత్స్యకారుల సమస్యలు నిమిత్తం ఈతకోట, గన్నవరం మీదుగా సఖినేటిపల్లి వెళుతున్న జనసేన పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి నాదెండ్ల మనోహర్ గ్రామస్తులు ధర్నాకు మద్దతు పలికారు. గ్రామ ప్రజలు తన బాధను నాదెండ్ల కు విన్నవించుకున్నారు. కాలువ వంతెన శిథిలావస్థకు చేరుకుందని ఆ వంతెన మీదుగానే అక్రమ మట్టి ఇసుక టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ఈ వంతెన కనుక కూలిపోతే మాకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి అని, గతంలో మేము ఈ సమస్యను స్థానిక ఎస్సై,తహసీల్దార్లకు పలువురు అధికారులకు చెప్పిన ఎవరూ పట్టించుకోలేదని తమ ఆవేదనను వెలిబుచ్చారు. ఈ సమస్య నిమిత్తం నాదెండ్ల మాట్లాడుతూ ఈ సమస్యను మా జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ సహకారంతో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నివేదిక అందజేస్తామని, సమస్య పరిష్కారం కాకపోతే మా జనసేన ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహిస్తామని గ్రామ ప్రజలకు భరోసా ఇచ్చారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు నేలపూడి స్టాలిన్ బాబు



పి.గన్నవరం ప్రజా పాలన ప్రతినిధి.. నరేంద్రపురం గ్రామంలో ఉన్న గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు నేలపూడి స్టాలిన్ బాబు ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాల వ్యవస్థ సమున్నతమైనదని పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విధంగా, దేశంలో మహోన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దే ఆశయంతో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వ్యవస్థ ఏర్పాటు చేయడమైనది అని కానీ నేడు గురుకుల పాఠశాలలు అల్లవరం సమనస, నరేంద్రపురం వంటి గ్రామలలో ఉన్న గురుకుల పాఠశాలలు విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, మరీ ముఖ్యంగా నరేంద్రపురం గురుకుల పాఠశాల పరిస్థితి మరీ అధ్వానంగా ఉందని, వెళ్ళుటకు మార్గం సరిగాలేదని వర్షం వస్తే ఆ మార్గం వెంబడి వెళ్ళుటకు విద్యార్థులు అధ్యాపకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని దుయ్య బట్టారు. ఇదే విషయమై గతంలో కలెక్టర్ హరికిరణ్ ను కలువగా ఆయన గురుకుల పాఠశాలకు ఏఏ మౌలిక వసతులు అవసరమో పాఠశాలలో మెరుగైన వసతులు ఉన్నాయా లేవా అని తెలుసుకొనుటకు ఒక బృందాన్ని పంపారు. గురుకుల పాఠశాలలో పిల్లలకు పడుకోవడానికి సరైన మంచాలు ఏర్పాటు చేయాలని, కనీసం నేలపై పరుపులు అయినా ఏర్పాటు చేయాలని,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ను పునరుద్ధరించాలని అదేవిధంగా ఆర్ఓ ప్లాంట్ ను పునరుద్ధరించాలని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, లేనిపక్షంలో గురుకుల పాఠశాల ల అభ్యుదయానికి తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని అన్నారు

## సిఎం పర్యటన ప్రాంతాలను పరిశీలించిన సబ్ కలెక్టర్



నరసాపురం, ఫిబ్రవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి) : ఈనెల చివరి వారంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నరసాపురం నియోజకవర్గ పర్యటన ఖరారు కానున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటించనున్న ప్రాంతాలను సబ్ కలెక్టర్ సి విష్ణుచరణ్ శుక్రవారం పరిశీలించారు. స్థానిక టైలర్ హై స్కూల్ గ్రౌండ్, వైఎన్ కళాశాల, లిఖితపూడి గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న హెలిప్యాడ్లను అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కందుల బాజీ సత్యనారాయణ, ఆర్ %ఌ% బి, పంచాయతీ రాజ్ తదితర శాఖల అదికారులు పాల్గొన్నారు.

## చందానగర్ డివిజన్ పరిధిలోని వేముకుంట కాలని సిసిరోడ్డు పనులను పరిశీలించిన కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డీ




శేరిలింగంపల్లి -ప్రజా పాలన /న్యూస్ :డివిజన్ పరిధిలోని వేముకుంట కాలనిలో ఇరవై లక్షల రూపాయలతో జరుగుతున్న సిసి రోడ్డు పనులను కాలని వాసులు జిహెచ్ఎంసి అధికారులతో కలిసి చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డీ పరిశీలించారు..కాలని వాసులకు ఇబ్బంది కలగకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని,డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని కార్పొరేటర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ స్రవంతి ఏఈ రమేష్ . డబల్ ఐ హరీష్ . అక్బర్ ఖాన్ . వరలక్ష్మి రెడ్డి. కార్తిక్ గౌడ్ . అమిత్ . కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ ఆత్మహత్య

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :తాండూర్ మండలం లోని గ్రామంలో శుక్రవారం సాయంత్రం సునీత అనే మహిళ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది శుక్రవారం ఉదయం పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు మృతదేహానికి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు అప్పజెప్పారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కరణ్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్ధిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టివిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరధన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


# మార్చి 14న రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 18 ఫిబ్రవరి ప్రజాపాలన : రాజీవ్ స్వగృహ అధీనంలోని 17 ఫ్లాట్ లను వేలం వేయనున్న సందర్భంగా సంబంధిత ప్రీ బిడ్ సమావేశాన్ని ఈనెల 18న జిల్లాలోని తాండూర్ పట్టణంలో నిర్వహించడం జరిగినదని, మార్చి14 న తాండూర్ పట్టణంలోని కొత్త మున్సిపల్ కార్యాలయ భవనంలో వేలం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ నిఖిల ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ప్రీ బిడ్ సమావేశంలో పాల్గొని ఎలాంటి చిక్కులు లేని ప్లాట్లుగా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్లాట్ల ప్రత్యేక వేలంలో పాల్గొనేందుకు మొదటి సారి దరఖాస్తు చేసుకున్నవారు ధరావత్తు సొమ్ము రూ.10,000 లు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చన్నారు. భూమి వినియోగానికి సంబందించిన మార్పులు చేయాల్సిన అవసరంలేని, ఎటువంటి చిక్కులు లేని వివాదరహిత ప్లాట్లు తాండూర్ పట్టణం నుండి హైదరాబాద్ కు పోయే రోడ్డుకు ప్రక్కన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విక్రయించడం జరుగుతున్నది. అన్ని సదుపాయాలతో పాటు తాండూర్ బస్సు స్టేషన్, రైల్వే స్టేషన్ నుండి 4 కిలోమీటర్లు దూరంలో, ఎంసిహెచ్, టిఎస్ రెసిడెన్సీ స్కూల్ ప్రక్కన మంచి ఆహ్లాదకర వాతావరణంలో ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరుగుతున్నది. ఆసక్తి గల వారు ఇతర వివరాలకు యాలాల డీటీ 7032676233, రాజీవ్ స్వగృహ జనరల్ మేనేజర్ వెంకటప్ప 7993455774 అలాగే కలెక్టరేట్లో 9666060192, 8466966630 లను సంప్రదించాలని తెలిపారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కారణజన్ముడు తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు: ప్రభుత్వ విప్ గాంధీ

**ప్రభుత్వ విప్ గాంధీ మరియు కార్పోరేటర్లు**




శేరిలింగంపల్లి -ప్రజా పాలన /న్యూస్ :60 ఏళ్ల తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను 14 ఏళ్ళల్లో నెరవేర్చిన ఉద్యమ నేత, తెలంగాణ రాష్ట్ర ప్రదాత, సంక్షేమపథకాలతో రాష్ట్రన్ని అభివృద్ధివైపు నడిపిస్తున్న బంగారు తెలంగాణ నిర్మాత ,కారణ జన్ముడు ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖరరావు 68 వ జన్మదినం సందర్భంగా మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో జరిగిన సర్వమత ప్రార్ధనల కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్ యాదవ్ , జగదీశ్వర్ గౌడ్ , నార్నె శ్రీనివాస రావు , పూజిత జగదీశ్వర్ గౌడ్ , మంజుల రఘునాథ్ రెడ్డి , మాజీ కార్పొరేటర్లు సాయి బాబా , రంగరావు తో కలిసి సర్వమత ప్రార్ధనలో పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ సీఎం కేసీఆర్ జన్మదినం ను పురస్కరించుకుని పురోహితులు, ముస్లిం మత పెద్దలు, పాస్టర్ల తో సర్వ మత ప్రార్ధనలు నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయం అని , ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్లు చల్లగా సుఖ ,సంతోషాలతో, ఆయురాగ్యాల తో జీవించాలని మనసారా దేవుడిని ప్రార్థిస్తున్నాను అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఈసారి మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా, ఒక సంబరంగా, పండుగలగా జరుపుకున్నామని , మొదటి రోజు వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమం, పండ్ల పంపిణీ, రెండో రోజు కొండాపూర్ ఏరియా ఆసుపత్రి లో మహా రక్తదానం నిర్వహించి నాతో పాటు 300 మందికి పైగా రక్తదానం చేయడం జరిగినది అని ,మూడో రోజు సర్వ మత ప్రార్ధనలు నిర్వహించి మొక్కలు నాటి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది అని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ఎవరికి తోచిన మేరకు వారు తమ సేవా దృక్పథాన్ని చాటుకునేల ఈ సంబరాలు చేశామని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం బాలింగ్ గౌతం



శేరిలింగంపల్లి -ప్రజా పాలన /న్యూస్ :ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ప్రైమరీ హాస్పిటల్ వద్ద తెరాస 109 డివిజన్ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే శ్రీ అరేకపూడి గాంధీ ,హాఫిజ్ పెట్ కార్పోరేటర్ పూజితజగదేశ్వర్ గౌడ్,మాదాపూర్ కార్పోరేటర్ జగదీశ్వర్ గౌడ్ మొక్కలు నాటడం జరిగింది. సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని టిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు పిలుపు మేరకు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ,డా వినయ్ ,మరియు, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, టిఆర్ఎస్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటిన కార్పోరేటర్ హమీద్ పటేల్



శేరిలింగంపల్లి -ప్రజా పాలన /న్యూస్ :తెరాస పార్టీ వర్కిగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రదాత మన ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన నంబరాలు కొండాపూర్ డివిజన్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. జన్మదిన వేడుకలలు రాజా రాజేశ్వరి కాలనీ హై టెన్షన్ 100 ఫీట్ రోడ్డులో ఉన్న జీహెచ్ఎంసి పురాతన బావి దగ్గర ఉన్న పార్కులో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా కొండాపూర్ డివిజన్ అధ్యక్షులు అబ్బుల కృష్ణగౌడ్, జనరల్ సెక్రటరీ పేరుక రమేష్ పటేల్, సెక్రటరీ జె. బలరాం యాదవ్, తెరాస సీనియర్ నాయకులు అన్నం శశిధర్ రెడ్డి, షేక్ చాంద్ పాషా, జంగంగౌడ్, రూపారెడ్డి, తిరుపతి యాదవ్, రవి శంకర్ నాయక్, సాయి శామ్యూల్ కుమార్, గోల్డెన్ తులిప్ అసోసియేషన్ సెక్రటరీ ఎస్వీయన్ రాజు, వెంకట్ రెడ్డి, న్యూ పీజేఆర్ నగర్ ప్రెసిడెంట్ వెంకటి, రాజా రాజేశ్వరి కాలనీ వైస్ ప్రెసిడెంట్ మధు ముదిరాజ్, నీలం కుమార్, మొహ్మద్ ఖాసీం, నీలం లక్ష్మణ్ ముదిరాజ్, డాక్టర్ రమేష్, గిరి గౌడ్, యాదగిరి, వెంకటరెడ్డి, మంగమ్మ, శ్యామల, దీపక్, వసీమ్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సేవామార్గమే అత్యుత్తమ మార్గం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 18 ఫిబ్రవరి ప్రజాపాలన : సేవా మార్గమే అత్యుత్తమ మార్గమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కొనియాడారు. శుక్రవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ జిల్లా కేంద్రలోని అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మాహారాజ్ 283వ జయంతిని బంజారా సోదర సోదరీమణులు ఘనంగా జరుపుకుని సేవాలాల్ చూపిన మార్గంలో పయనించడం గొప్ప విషయమని కొనియాడారు. మనుషులంతా ఫలితం ఆశించని పనులు చేయాలని శ్రీ సేవాలాల్ మహారాజ్ గొప్పగా పిలుపునిచ్చారని గుర్తు చేశారు. బంజారా జాతికే కాదు యావత్ జాతికి ఆదర్శ ప్రాయులుగా నిలిచారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజన తండాలు, హరిజన వాడలు బాగుపడాలని, అన్ని ప్రాంతాలు, అన్నివర్గాల వారు సమానంగా అభివృద్ధి అయ్యేలా కృషి చేస్తున్నారన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ సాకారంతో గిరిజన భవన్ నిర్మించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల నేస్తం తెలంగాణ ప్రభుత్వం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 18 ఫిబ్రవరి ప్రజాపాలన : రైతన్నల నేస్తం తెలంగాణ ప్రభుత్వమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కొనియాడారు. శుక్రవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ పట్టణంలోని డిసి ఎంఎస్ కార్యాలయంలో శనిగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన శనగలకు గిట్టుబాటు ధర రాక నష్టపోతున్నారని, మధ్యవర్తులు, వ్యాపారులతో రైతులు నష్టపోరాదని, రైతుల బాధలు గమనించి శనిగల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల ఆనందం కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నారని, రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు, రైతులు ఈ కొనుగొలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని లాభ పడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణా రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీడీవో



రాయికల్ , ఫిబ్రవరి 18 (ప్రజా పాలన ప్రతినిధి): రాయికల్ మండ లం లో లో వడ్డెర కాలని గ్రామం,భూపతిపూర్ గ్రామం లోని జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద మంజూరై నిర్మాణం జరుగుతున్న సిసి రోడ్లను రాయికల్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గంగుల నంతోష్ కుమార్ పరిశీలించారు .ఆయన వెంట రాయికల్ మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడు మహేశ్వర రావు ,పంచాయతీ రాజ్ ఏ .ఈ .ప్రసాద్ భూపతిపూర్ గ్రామ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్ ,వడ్డెర కాలని సర్పంచి నరసయ్య , కార్యదర్శి వెల్డి దివ్య , అజయ్ ఉన్నారు .

## తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో కొయ్యడ బి ఉమర్కన్ గూడ ఫ్రూట్ మార్కెట్ శంకుస్థాపన చేసిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



ఇబ్రహింపట్నం ఫిబ్రవరి తేదీ 18 ప్రజాపాలన ప్రతినిది : రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని కోహెడ-ఉమరా?న్ గూడ రోడ్ నుండి కోహెడ ఫ్రూట్ మార్కెట్ వరకు 50లక్షల రూపాయలతో నిర్మించనున్న 100ఫీట్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ,శ్రీమతి సబిత ఇంద్రారెడ్డి ,తెరాస జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ,ఎమ్మెల్యేలు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,శ్రీ బేతి సుభాష్ రెడ్డి ,వ్యవసాయ %ు% మార్కెటింగ్ కమిషనర్ రఘునందన్ రావు, ప్రజాప్రతినిధులు,మార్కెటింగ్ అధికారులు, తదితరులు. టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎన్.రాములు

## కొన్ని దృశ్యాలు

తొమ్మిదో తరగతిలో టీచర్ ట్రైనింగ్ ఇస్తున్న సార్లు క్లాస్‌రూమ్‌కి వచ్చి అందరు నిలబడమన్నారు. బాగా ఎత్తున్న, వయస్సు ఎక్కువున్న క్లాస్‌మేట్స్ ముగ్గురిని నిలబడమని మిగితా వారిని కూర్చోమన్నారు శంకరయ్య సారు. శంకరయ్య సారు మాకు టీచర్ ట్రైనింగ్ విద్యార్థులకు కూడా చదువు చెప్పేవాడు. అలా తొమ్మిదో తరగతి నుంచి తీసుకువెళ్ళిన క్లాస్‌మేట్‌లు తర్వాత టీచర్లు అయ్యారు. అప్పుడు టీచర్ ట్రైనింగ్ చేస్తే 25 రూపాయలు. నెల నెలా స్టైఫండ్ ఇచ్చేవాళు ళ.

ముద్దు రామకృష్ణయ్య విద్యార్థులకోసం స్విమ్మింగ్ ఫూల్ కట్టించాలని పూనుకున్నాడు. స్వంతంగా విద్యార్థి దశలోనే సంపాదించడం అవసరమని అనుకునేవాడు. స్విమ్మింగ్ ఫూల్‌కు కంకర కొడితే తట్టకు ఇంత అని, డబ్బాకు ఇంతా అని ఇచ్చేవారు. రాళ్ళను కంకరగా మార్చి కొంత సంపాదించాము. కంకర కొట్టినప్పుడు పెద్ద రాయిని చేత్తో పట్టుకోవడంతో వేళ్ళు పగిలేవి. దాంతో కంకర కొట్టడం మానేశా. స్విమ్మింగ్‌ఫూల్ తయారయ్యాక నిండా నీళ్ళతో నీలి రంగులో తలతలా మెరిసేవి.

మిన్నేని విద్యాసాగర్‌రావు హైస్కూల్ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్‌గా ఉండేవాడు. ఆయన హెడ్మాస్టర్ రూమ్‌లోకి వెళ్ళేవాడు. హెడ్మాస్టర్ రూమ్‌లోకి వెళ్ళడమంటే మాటలా! ఆయనను చూస్తేనే భయమయ్యేది. నిజానికి ఆయన ఏమి అనేవాడు కాదు. ఊరకే భయపడేవాళ్ళం.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## మేకవనంపల్లిలో అండర్ డ్రైనేజీ పనులు

### సర్పంచ్ పట్లోళ్ళ శశిధర్ రెడ్డి



వికారాబాద్ బ్యూరో 18 ఫిబ్రవరి ప్రజాపాలన : పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని మేకవనంపల్లి గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ శశిధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మోమిన్పేట్ మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సర్పంచ్ మాట్లాడుతూ పాత చర్చ నుండి గ్రామపంచాయతీ సమీపం నుండి పట్లోళ్ళ రాంచందర్ రెడ్డి ఇంటి వరకు అండర్ డ్రైనేజీ కొరకు పెద్ద పైపులు వేశామని పేర్కొన్నారు. ఓపెన్ సైడ్ డ్రైనేజీ లేకుండా అండర్ డ్రైనేజీ పనులను కొనసాగిస్తున్నామని వివరించారు. ఐదు లక్షల జడ్పీ నిధులతో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నామని స్పష్టం చేశారు. గ్రామానికి అత్యంత ఆవశ్యకత ఉన్న పనులను గుర్తించి పూర్తి చేస్తామని చెప్పారు. గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రావణి, ఉప సర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ గోవర్ధన్ రెడ్డి, వార్డు మెంబర్ సంతోష్ కుమార్ రెడ్డి కారోబార్ శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను విజయవంతం చేయండి :బోనకల్ ఉప సర్పంచ్ రాఘవ్ గౌడ్



బోనకల్ ,ఫిబ్రవరి 18 ప్రజా పాలన ప్రతినిధి:బోనకల్ మండల కేంద్రంలో శివరాత్రి సందర్భంగా స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ నరసింహ రావు జ్ఞాపకర్థంగా ఈ నెల 20 వ తేదీనుండి మధిర నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించనున్నట్లు తెలియచేశారు.క్రీడలు యువతలో మానసిక స్థైర్యాన్ని సమస్యలను ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తాయని మధిర నియోజకవర్గంలోని యువత బోనకల్ లో నిర్వహించనున్న క్రికెట్ పోటీలలో అధికసంఖ్యలో పాల్గొనిటోర్నమెంట్ ను విజయవంతం చైయాలని కోరారు. టోర్నమెంట్ లో పాల్గొని మొదటి స్థానం సాధించిన జట్టు కు 20 వేల రూపాయలు యెస్.కె మీరసా,ద్వితీయ స్థానం సాధించిన జట్టుకు 15 వేలు భూక్య సైదా నాయక్, దామల్ల కిరణ్, తృతీయ స్థానం సాధించిన జట్టుకు 10 వేల రూపాయలు, ఆగ్రో ఏజెన్సీ అధినేత చేబ్రోలు వెంకటేశ్వర్లు నాల్గో స్థానం సాధించిన జట్టుకు ,పిల్లలమర్రి నాగేశ్వరరావు క్రీడాకారులకు ఇతర ప్రోత్సహక బహుమతులను ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకురి నాగేశ్వరరావు,మోర్ల వినోద్,రాజేష్,నితీష్,అనిల్, మనోజ్,సాంబ,గోపి,సాయి గోపి,వెంకటేశ్వర్లు, ఉదయ్, స్వామి వివేకానంద యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లి ,ముదిగొండ పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్



పాలేరు పిబ్రవరి 16 ప్రజాపాలన ప్రతినిధి నేలకొండపల్లి ప్రజల అంచనాలను అందుకుంటూ పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకాన్ని పెంచాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు. శుక్రవారం ఖమ్మం రూరల్ డివిజన్ పరిధిలోని నేలకొండపల్లి ,ముదిగొండ పోలీస్? స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించారు.పోలీస్? స్టేషన్? పరిసరాలు, స్టేషన్? నిర్వహణ, పోలీసుల పనితీరు, రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. కేసుల వివరాలు, శాంతి భద్రతలు, పోలీస్ స్టేషన్ లో 14 ఫంక్షనల్ వర్టికల్స్ పనివిధానాన్ని పరిశీలించారు. ఆనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..పోలీస్ స్టేషన్ కి వచ్చే వారి పట్ల వివక్ష చూపకుండా అందరికీ సమానంగా న్యాయం అందేలా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల గౌరవం భంగం కలగకుండా మెరుగైన సేవలను అందించేందుకు కృషి చేయాలన్నారు. శాంతి భద్రతలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడంతో పాటు కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు ఏ విదంగా గౌరవం ఇవ్వాలి, వారిని ఏ విదంగా రిసీవ్ చేసుకోవాలి, స్టేషన్ లలో రికార్డులను ఏవిధంగా భద్రపరుచుకోవాలి, స్టేషన్ పరిసరాలను ఏ విదంగా పరిశుభ్రపరుచుకోవాలి, కానిస్టేబుల్స్ విధుల పట్ల ఏ విదంగా బాధ్యతయుతంగా ఉండాలి, అనే అంశాలపై తగు సూచనలు చేశారు.

## నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదు: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 18 ఫిబ్రవరి ప్రజాపాలన : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత కార్యక్రమమైన హరితహారం నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. శుక్రవారం స్థానిక డిపిఆర్సి భవనములో సంబంధిత అధికారులతో హరితహారం నర్సరీల నిర్వహణ, వైకుంఠధామాలు, కళ్లాల నిర్మాణపు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2022-23 సంవత్సరంలో 8వ విడత హరితహారంలో భాగంగా నర్సరీల ద్వారా అవసరమైన నాణ్యమైన మొక్కలు అందించేందుకు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. కొన్ని గ్రామ పంచాయతీలలో ఇప్పటి వరకు మొలకలు మొలకేత్తక పోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారం రోజులలో మొలకేత్తని స్థానంలో నారు తెప్పించి నాటాలన్నారు. ప్రతి నర్సరీ పచ్చదనంతో కళకళలాడాలని అన్నారు. ఇట్టి పనులను ఎంపీడీఓల పర్యవేక్షణలో జరగాలని తెలిపారు. ముఖ్యంగా యాలాల, నవాబుపేట మండలాల ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తక్కువ సమయంలో వేగవంతంగా పెరిగే గుల్మొహర్, టెకోమా, మునగ మొక్కలను నాటాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు అనుకున్నంతగా కల్లాల నిర్మాణపు పనులు చేపట్టకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేసారు. వారం రోజులలో ఔత్సాహికులైన రైతులను గుర్తించి గ్రౌండింగ్ పనులను పూర్తి చేయాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న వైకుంఠధామాల నిర్మాణపు పనులను వారం రోజులలో పూర్తి చేసి సంబంధిత కాంట్రాక్టర్ కు డబ్బులు చెల్లించేందుకు గాను వెంటనే ఎఫ్ టిఓ లు అప్లోడ్ చేయాలని ఆదేశించారు. గ్రామాలకు మంజూరైన సీసీ రోడ్ల పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని తెలిపారు. అన్ని గ్రామాలలో ఉపాధి హామీ కూలీలు 50 శాతానికి తగ్గకుండా చూడాలని సూచించారు. ఇక నుండి సంక్షేమ కార్యక్రమాలపై ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, చేపట్టే పనులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు.ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డిఆర్డిఓ కృష్ణన్, పంచాయతీ రాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి ఎంపీడీఓలు, ఎంపీవోలు, పిఆర్ ఇఇ లు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వాలెంట్రీ టీచర్ను నియమించారు



ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 18ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా యాచారం మండలము కొత్తపల్లి గ్రామంలో ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల సంఖ్య పెరిగినందున వలన స్కూల్ కి టీచర్ కావాల్సినందున ప్రైమరీ స్కూల్ చైర్మన్ చాట్ల కృష్ణ, మరియు గ్రామ యువజన సంఘ నాయకులు కోరడం వెంటనే ఒక మంచి మనసుతో విద్యార్థుల చదువుల కోసం ఆలోచన చేసి కొత్తపల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు పెద్దాపురం నరసింహ ఆయన సొంత అమౌంట్ తో శాలరీ ఇస్తానని గ్రామానికి చెందిన కొండాపురం రాణి ని ప్రైమరీ స్కూల్ %జ.జ%. టీచర్ గా ఈ రోజు నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ యువజన సంఘం నాయకులు కొంగల యాదగిరి, కంబాలపల్లి విప్లవ్ కుమార్, కంబాలపల్లి సైదులు, పోలే శివ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



కొడిమ్యాల, ఫిబ్రవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రులలో డబ్బులు ఖర్చు కాగా సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 19మంది లబ్ధిదారులకు రూపాయలు 5,63450/.విలువగలచెక్కులను శుక్రవారం రోజున కొడిమ్యాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే రవిశంకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పేద ప్రజలు అనారోగ్యంతో ఆసుపత్రుల్లో డబ్బులు ఖర్చు పెట్టుకుని చికిత్స చేయించుకొని ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చి అందుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్విండో చైర్మన్ మేనేని రాజనర్సింగరావు, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, తెరాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, సర్పంచులు మరియు ఎంపీటీసీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పలు శుభకార్యాలకు హాజరైన జడ్పీ చైర్మన్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్



బోనకల్ ,ఫిబ్రవరి 18 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామం లో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు పర్యటించి మొదటిగా బోనకల్ మండల కేంద్రంలో యార్లగడ్డ చిన్న నర్సింహా మనవరాలు ప్రధాన కార్యక్రమానికి హాజరై నూతన వధువు ఆశీర్వదించారు.అనంతరం ముష్టికుంట్ల గ్రామంలో బంధం శ్రీను మనవరాలు బారసాల కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బోనకల్ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, టిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు బంధం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి భానోత్ కొండ, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు మూడవతు సైదా, బోనకల్ ఉపసర్పంచ్ యార్లగడ్డ రాఘవ, టిఆర్ఎస్ పార్టీ బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండపనేనిసుధాకర్ రావు, మోర్ల శ్రీనివాస్ రావు, యార్లగడ్డ మహేశ్వరరావు, కరి వేద సుధాకర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు టిఆర్ఎస్ ప్రభుత్వంపెద్దపీట వేస్తుంది: జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర 18 ఫిబ్రవరిప్రజాపాలన ప్రతి మధిర మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడు %×జణూ% కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిజడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలోఅంగన్వాడీ లకు తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని అందులో భాగంగా టీచర్ల జీతాలు రివైజ్ చేసి వారికి అలానే ఆయాలకు వేతనాలను మూడింతలు చేస్తూ పీఆర్సీని 30 శాతం పెంచారని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు శుక్రవారం నాడు మధిర పట్టణంలోని %×జణూ% కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ముందుగా అంగన్వాడీ టీచర్లకు, ఆయాలకు నేత చీరలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారుమహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణాభియాన్ పథకం లో భాగంగా అంగన్వాడీ టీచర్లకు, సూపర్ వైజర్లకు స్మార్ట్ ఫోన్లను పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నేతన్నల కు ఉపాధి కల్పించే దిశగా వారిని ప్రమోట్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ లకు నేత చీరలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.అంగన్వాడీ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వరావు ఆత్మ కమిటీ చైర్మన్ కోటేశ్వరావు మున్సిపల్ చైర్మన్ లతా విద్యా లత ఎంపిపి లత వార్డ్ కౌన్సిలర్ మల్లాది వాసు సరిత అప్పారావు రాఘవ అధికారులు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## మధిర మండలం రూరల్ గ్రామాల్లో గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు



మధిర ఫిబ్రవరి 18 ప్రజాపాలన ప్రతినిధి మధిర మండలం రూరల్ గ్రామాల్లో శుక్రవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పిహెచ్సి దెందుకూరు వైద్యఅధికారులు డా వెంకటేష్ డా శశిధర్ ఆధ్వర్యంలో పిహెచ్సి పరిధి లో ఉన్న గ్రామాల లో ఉన్న గర్భిణీ స్త్రీలకు ప్రత్యేకముగా వైద్య పరీక్షలుచేసి తగిన మందులు ఇచ్చారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ కాన్పు సమయం లో 102 మరియు 108 అంబులెన్స్ ద్వారా మధిర ప్రభుత్వం హస్పటల్ నందు సుఖ ప్రసవం నిమిత్తం తప్పక రావాలి అని మీకు ఎప్పుడు ఏ సమస్య వచ్చిన వెంటనే వైద్య సిబ్బంది కి తెలియపరచాలని సూచనలు చేస్తూ బర్త్ ప్లాన్ గురించి పోషక ఆహారం గురించి ప్రభుత్వ హాస్పిటల్ యెక్క డెలివరీ ప్రాముఖ్యత గురించి కెసిఆర్ కిట్టు ప్రాముఖ్యత గురించి సంపూర్ణ ముగా వివరించినారు. ఎనిమియా ఉన్న వారికీ ఐరన్ టాబ్లెట్ ఇచ్చినారు. కావలిసిన వారికీ ఐరాన్ సూక్రోజ్ ఇంజక్షన్ పెట్టినారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్య సిబ్బంది హెల్త్ విజిటర్ బి కౌసల్య హెచ్ఎస్ సుబ్బలక్ష్మి హెచ్ఎస్ కొండయ్య స్టాఫ్ నర్స్ లు రజని సృజన ఎఎన్ఎమ్ లు భారతి వై లక్ష్మి రాజేశ్వరి విజయ్ లక్ష్మి అరుణ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరుణాను ఆశీర్వదించిన సర్పంచ్ అయిలూరి లక్ష్మీ..



తల్లాడ, ఫిబ్రవరి 18 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని కుర్నవల్లి గ్రామంలో నూతన వధువు యరమల కరుణాను గ్రామ సర్పంచ్ అయిలూరి లక్ష్మి, శివారెడ్డి దంపతులు శుక్రవారం ఆశీర్వదించారు. కరుణా వివాహ మహోత్సవం సందర్భంగా వారు నూతన వధువుకు అక్షంతలు వేసి ఆశీర్వదించారు. పది కాలాల పాటు పిల్లాపాపలతో హాయిగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు మహిళలు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ భీమేశ్వర స్వామి రథోత్సవం



రాయికల్ , ఫిబ్రవరి 18 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండల కేంద్రంలో శ్రీ భీమేశ్వర స్వామి జాతర చివరి రోజైన రథోత్సవం రంగ వైభవంగా కోలాహలంగా భక్తుల కేరింతలతో జరిగింది .రథోత్సవంలో రాయికల్ మండలము మరియు వివిధ మండలాల నుండి భక్తులు తండోపతండాలుగా పాల్గొని వారిమొక్కులను తీర్చుకున్నారు.

# సినిమాస్కోప్

## 1930 లుక్ లో మెగా హీరో..!



క్రేజీ మల్టీస్టారర్ ఆర్ ఆర్ ఆర్‌లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ తో కలిసి రామ్ చరణ్ నటించిన విషయం తెలిసిందే. జక్కన్న అత్యతం ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించిన ఈ మూవీ పాన్ ఇండియా లెవెల్లో దాదాపు 14 బారతీయ భాషల్లో కనీ వినీ ఎరుగని రీతిలో విడుదల కాబోతోంది. గత కొంత కాలంగా రిలీజ్ విషయంలో తర్జన భర్జన పడుతూ వచ్చిన మేకర్స్ ఎట్టకేలకు ఆర్ ఆర్ ఆర్ రిలీజ్ డేట్ ని మార్చి 25న ఫైనల్ చేసేశారు. దీంతో ఇద్దరు హీరోలు తమ తదుపరి ప్రాజెక్ట లపై దృష్టి పెట్టారు. ఎన్టీఆర్ .. కొరటాల శివతో చేయనున్న తన 30 వ ప్రాజెక్ట్ పై దృష్టిపెట్టారు. ఇదే తరహాలో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన తదుపరి చిత్రానికి వెళ్లి పోయాడు. శంకర్ తో చరణ్ ఓ భారీ మూవీని చేస్తున్న విషయం తెలిసిందే. ఆర్సి 15 అనే వర్కింగ్ టైటిల్ తో రూపొందుతున్న ఈ మూవీ ప్రస్తుతం వార్తల్లో నిలుస్తోంది. ఇటీవలే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ ని రాజమండ్రిలో ప్రారంభించిన విషయం తెలిసిందే. అక్కడ హెవీ క్రౌడ్ మధ్య భారీ స్థాయిలో కీలక ఘట్టాలని చిత్రీకరిస్తున్నారు. చరణ్ ఇందులో టూ డైమెన్షన్స్ వున్న పాత్రల్లో కనిపించబోతున్నారంటూ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇందులో ఒక పాత్ర పొలిటిక్ లీడర్ గానూ.. మరో పాత్ర పవర్ ఫుల్ గా సాగే ప్రభుత్వ అధికారిగానూ వుంటుందని ఇప్పటికే ఓ వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ ఆసక్తికరమైన న్యూస్.. రామ్ చరణ్ టెర్రిఫిక్ లుక్ అంటూ ఓ ఫొటో నెట్టింట వైరల్ గా మారింది. డ్యుయల్ రోల్ లో రామ్ చరణ్ కనిపించనున్న ఈ మూవీలోని తండ్రి పాత్రకు సంబంధించిన స్టిల్ అంటూ ప్రచారం జరుగుతోంది. తండ్రి పాత్రకు సంబంధించిన వెర్షన్ అంతా 1930 నేపథ్యంలో వుంటుందని చెబుతున్నారు. ఈ పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ అంటూ ఓ ఫొటో తాజాగా బయటికి వచ్చింది. కోర మీసాలతో మ్యాన్లీగా ఈ లుక్ లో చరణ్ కనిపిస్తున్నారు. పంచెకట్టు.. పైన వైట్ టీషర్ట్ వేసుకుని చేతిలో బుల్లి డాగ్ ని పట్టుకుని చరణ్ కనిపిస్తున్న లుక్ ఆకట్టుకుంటోంది. పక్కాగా చెప్పాలంటే ఆర్ ఆర్ ఆర్ లో అల్లూరి సీతారామరాజు లుక్ ని పోలి వుండటం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే ఇది నిజంగానే శంకర్ ఆర్సి15 కి సంబంధించిన స్టిల్లేనా అన్నది క్లారిటీ లేదు. కానీ సినిమాలో మాత్రం చరణ్ కు సంబంధించిన ఓ పాత్ర మాత్రం 1930 నేపథ్యంలో సాగుతుందని మాత్రం స్పష్టంగా తెలుస్తోంది. చరణ్ లుక్ మ్యాన్లీగా వుండటంతో లుక్ అదిరిందంటూ నెట్టింట అభిమానులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. సమకాలీన రాజకీయాలపై శంకర్ సంధిస్తున్న సెటైరికల్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. దిల్ రాజు శిరీష్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. వచ్చే ఏడాది అంటే 2023 సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయనున్న ఈ మూవీలో అంజలి - జయరామ్ - సునిల్ - శ్రీకాంత్ - నవీన్ చంద్ర కీలక పాత్రల్లో నటిస్తుండగా ప్రధాన విలన్ గా దర్శకుడు ఎస్. జె . సూర్య నటిస్తున్నారు.

## తారక్ తర్వాత బన్నీతోనే.. ఆలియా హింట్!



సీత పాత్రలో నటిస్తోంది ఆలియా భట్. రామ్ చరణ్ అల్లూరి సీతారామరాజుగా కనిపించనుండగా అతడికి జోడీగా కనిపించనుంది. ఆలియా కనిపించేది కొన్ని నిమిషాలే అయినా తను తెరపై కనిపించినంతసేపూ కళ్లప్పగించాల్సిందే అన్నంతగా ఆ పాత్రను దర్శకధీరుడు రాజమౌళి డిజైన్ చేశారని టాక్ వినిపించింది. ఇదిలా ఉంటే ఆలియా కోసం టాలీవుడ్ స్టార్ హీరోలు పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. చరణ్ సరసన డెబ్యూ ఇస్తున్న ఈ బ్యూటీ ఆ తర్వాత కూడా ఆర్.ఆర్.ఆర్ కోస్టార్ తారక్ తో జత కట్టనుంది. కొరటాల- ఎన్టీఆర్ సినిమాలో ఆలియాని కథానాయికగా ఫైనల్ చేసినట్టు ఇటీవల కథనాలొచ్చాయి. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇంతలోనే ఓ ఇంటర్వ్యూలో ఆలియా చెప్పిన సంగతులు టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారాయి. చరణ్- ఎన్టీఆర్ తర్వాత బన్నీతో నటించేందుకు ఆలియా ఆసక్తిని కనబరచడం విశేషం. అంతేకాదు.. బన్నీని తాను ఎంతగా అభిమానిస్తుందో ఎక్స్ ప్రెస్ చేసేందుకు ఏమాత్రం వెనకాడలేదు. బన్నీకోసం తాను ఒక స్టోరి లైన్ కూడా చెప్పుకొచ్చింది ఆలియా. ఆ కథ ఎలా ఉంటుంది? అంటే అందులో బన్నీ నేను దుష్టశక్తులపై పోరాడతాం! అంటూ లైన్ చెప్పేసింది. ఇప్పుడు దర్శకరచయితలు ఈ లైన్ తో స్క్రిప్ట్ ని రెడీ చేస్తే వెంటనే దానికి సంతకం చేసేందుకు ఆలియాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అంతేకాదు బన్నీలో క్వాలిటీస్ గురించి ఆలియా ఎంతో అందంగా చెప్పుకొచ్చింది. అతడు డ్యాన్సులు అదరగొడతాడని తన పని తీరు అద్భుతంగా ఉంటుందని కూడా పొగిడేసింది. ఎంతో స్టైలిష్ గా ఉంటాడని కూడా ఐకన్ స్టార్ కి కితాబిచ్చింది. చూస్తుంటే ఆలియా ఇక పర్మినెంట్ గా టాలీవుడ్ కే అంకితమవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. చరణ్ - తారక్ - బన్నీ తర్వాత ఎవరితో నటిస్తుంది? అంటే .. అది కచ్ఛితంగా ప్రభాస్ అయ్యుండాలి. వరుసగా టాలీవుడ్ పాన్ ఇండియా స్టార్లకు సై అనేస్తుందన్నమాట. అలియా తన తదుపరి చిత్రం గంగూబాయి కతియావాడి రిలీజ్ ప్రమోషన్స్ లో బిజీగా ఉంది. ఇంటర్వ్యూల్లో తెలుగు హీరోల్లో తన ఫేవరెట్ల గురించి హింట్ ఇచ్చేస్తోంది. కేవలం స్టార్ హీరోలకు మాత్రమే!ననికూడా చెప్పేస్తోంది. భన్సాలీ హీరోయిన్ గా నటించాలన్న కోరిక ఫలించింది. అది గంగూబాయితో నిజమైంది కాబట్టి రెండవది బన్నీతో కలిసి పని చేయాలనుకుంటోంది. ఇదీ నెరవేరాలని ఆశిద్దాం. అల్లు అర్జున్ తో ఎలాంటి సినిమాలో నటించాలనుకుంటున్నారు? అంటే.. వెంటనే స్టోరీ లైన్ తనే చెప్పేసిందన్నమాట. ఇది చెప్పడానికి నేను ఫిల్మ్ మేకర్ ని లేదా రచయితను కాదని నాకు తెలుసు. కానీ బన్నీ చాలా స్టైలిష్ గా ఉంటాడు. స్టైలిష్ అంటే ఇక్కడ తొడుక్కునే దుస్తులు మాత్రమే కాదు. నేను అతని పనితీరు గురించి మాట్లాడుతున్నాను. అతను ఇలాంటి స్టైలిష్ లుక్ ను కలిగి ఉన్నాడు. అతను డ్యాన్స్ చేసే విధానం అద్భుతం. కెమెరాపై అతనికి అలాంటి కమాండ్ ఉంది. బహుశా మేం కలిసి పని చేస్తే.. ఒకవిధంగా ఈవిల్స్ తో పోరాడతాం అని చెప్పింది. దయచేసి ఎవరైనా ఇలాంటి కథను రాయాలని నేను భావిస్తున్నాను అని అంది. దర్శకరచయితలూ వింటున్నారా? మరోవైపు ఆలియ భట్ నటించిన భారీ పాన్ ఇండియా చిత్రం బ్రహ్మాస్త్ర రిలీజ్ కి రెడీ అవుతోంది. ఇందులో ప్రియుడు రణబీర్ కథానాయకుడిగా నటించాడు. నాగార్జున - అమితాబ్ వంటి టాప్ స్టార్లు ఉన్నారు. బ్రహ్మాస్త్ర తాజా టీజర్ అంతర్జాలంలోకి దూసుకెళ్లిన సంగతి తెలిసిందే.

## మెగాస్టార్ మళ్లీ అదే తప్పు చేస్తున్నారా..?

మెగాస్టార్ చిరంజీవి - మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కలిసి నటించిన సినిమా "ఆచార్య". సక్సెస్ ఫుల్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాని కొణిదెల ప్రొడక్షన్స్ సమర్పణలో మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై నిరంజన్ రెడ్డి - అన్వేష్ రెడ్డి నిర్మించారు. ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా 2022 ఏప్రిల్ 29న విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అయితే అదే రోజున ఈ సినిమాని హిందీలో కూడా రిలీజ్ చేయనున్నారు. ప్రముఖ బాలీవుడ్ నిర్మాణ సంస్థ పెన్ స్టూడియోస్ వారు "ఆచార్య" చిత్రాన్ని హిందీలో డబ్ చేసి విడుదల చేయబోతున్నారు. ఈ విషయాన్ని పెన్ సంస్థ ఓ ప్రకటన ద్వారా వెల్లడించారు. తమ బ్యానర్ లో రూపొందిన 'గంగుభాయి కతియావాడి' సినిమా ఫిబ్రవరి 25న.. సినిమా అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్న 'ఆర్.ఆర్.ఆర్' చిత్రాన్ని హిందీలోనూ మార్చి 25న విడుదల చేయనున్నట్లు తెలిపారు. 'అటాక్ పార్ట్-1' మూవీని ఏప్రిల్ 1న.. 'జెర్సీ' హిందీ రీమేక్ ను ఏప్రిల్ 14న విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలోనే 'ఆచార్య' హిందీ వర్షెన్ ను ఏప్రిల్ 29న విడుదల చేస్తున్నామని పెన్ స్టూడియోస్ సంస్థ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా వెల్లడించింది. గతంలో చిరంజీవి నటించిన 'సైరా నరసింహారెడ్డి' సినిమాని పాన్ ఇండియా స్థాయిలో పలు ప్రధాన భారతీయ భాషల్లో రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. చిరంజీవికి బాలీవుడ్ లో పెద్దగా మార్కెట్ లేకపోయినా.. పాన్ ఇండియా మార్కెట్ ని లక్ష్యంగా చేసుకుని 'సైరా' సినిమాని హిందీలో రిలీజ్ చేసారు. రామ్ చరణ్ నిర్మించిన ఈ చిత్రం అక్కడ నష్టాన్నే మిగిల్చింది. ఇప్పుడు చెర్రీ నిర్మాణ భాగస్వామిగా ఉన్న "ఆచార్య" చిత్రాన్ని పెన్ స్టూడియోస్ సంస్థ హిందీలో విడుదల చేయడానికి రెడీ అయింది. దీంతో మెగాస్టార్ మళ్లీ అదే తప్పు చేస్తున్నాడనే కామెంట్స్ సోషల్ మీడియాలో




వినిపిస్తున్నాయి. కానీ ఈసారి నార్త్ లో కూడా చిరు మంచి లాభాలు రాబట్టి తన సత్తా ఏంటో బాలీవుడ్ బాక్సాఫీస్ కు చూపిస్తాడని మెగా ఫ్యాన్స్ నమ్ముతున్నారు. అందులోనూ 'ఆర్.ఆర్.ఆర్' సినిమాతో చరణ్ పాన్ ఇండియా స్టార్ గా మారి పోతారు. తనయుడి క్రేజ్ కూడా చిరంజీవికి కలిసొచ్చే అవకాశం ఉంది. కొరటాల శివ శైలిలో సందేశాత్మక అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్టైనర్ గా 'ఆచార్య' చిత్రాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో చిరంజీవి సరసన కాజల్ అగర్వాల్.. రామ్ చరణ్ కు జోడీగా పూజా హెగ్డే హీరోయిన్లుగా నటించారు. రెజీనా కాసాండ్రా - సంగీత ప్రత్యేక గీతాల్లో కనిపించగా.. సోనూసూద్ - జిషు సేన్ గుప్తా - వెన్నెల కిశోర్ - పోసాని కృష్ణ మురళి - తనికెళ్ళ భరణి - సౌరవ్ లోకేష్ - అజయ్ కీలక పాత్రలు పోషించారు. మణిశర్మ సంగీతం సమకూరుస్తున్నారు. తిరునవుక్కరసు సినిమాటోగ్రఫీ అందించగా.. సురేష్ సెల్వరాజన్ ప్రొడక్షన్ డిజైనింగ్ చేశారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న 'ఆచార్య' సినిమాకు సంబంధించిన నిర్మాణాంతర పనులు చివరి దశకు చేరుకున్నాయి.

## ఫైనల్ గా స్ట్రీమింగ్ కి వచ్చేసిన "బంగార్రాజు"..!




ఈ ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ అయ్యి పండుగ సినిమాగా మారి సాలిడ్ హిట్ గా నిలిచిన చిత్రం ఏదన్నా ఉంది అంటే అది అక్కినేని వారి మరో క్రేజీ మల్టీ స్టారర్ చిత్రం "బంగార్రాజు" అనే చెప్పాలి. దర్శకుడు కళ్యాణ్ కృష్ణ అక్కినేని నాగార్జున మరియు నాగ చైతన్యల తో గత చిత్రం "సోగ్గాడే చిన్ని నాయన" కి సీక్వెల్ గా చేసిన ఈ సినిమా కూడా ఆ సినిమా తరహా లోనే మంచి హిట్ అయ్యి వారి ఖాతాల్లో మరో హిట్ గా నిలిచింది. మరి సంక్రాంతి కానుకగా రిలీజ్ అయ్యిన ఈ చిత్రం ఓటిటి లో ఎప్పుడెప్పుడు వస్తుందా అని కూడా ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూడగా ఇప్పుడు ఫైనల్ గా అందుకు తెర పడింది.. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకున్న జీ 5 ఓటిటి లో ఈరోజు ఫిబ్రవరి 18న డిజిటల్ ప్రీమియర్ గా అందరి ముందుకు వచ్చేసింది. మరి అప్పుడు ఎవరైనా మిస్ అయ్యి ఉంటే ఇక ఇప్పుడు నుంచి చూసేయొచ్చు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయుతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989